మరియు జిద్దహ్‌ల మధ్య ఉన్నంత దూరం ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేసే వారు. ఇవన్నీ 48 మైళ్ళుదూరంలో ఉన్నాయి.[359] (ముఎ'త్తా మాలిక్)

١٣٥٢ - [ ٢٠ ] ( ضعيف ) (٤٢٦/١)

وَعَنِ الْبَرَاءِ قَالَ: صَحِبْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم ثَمَانِيَةَ عَشَرَ سَفَرًا فَمَا رَأَيْتُهُ تَرَكَ رَكْعَتَيْنِ إِذَا زَاغَتِ الشَّمْسُ قَبْلَ الظُّهْرِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ

1352. (20) [1/426- బలహీనం]

బరా' (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట 18 రోజుల వరకు ప్రయాణంలో ఉన్నాను. సూర్యుడు వాలిన తర్వాత ''జుహ్రుకు ముందు 2 రకా'తులు సున్నతులు చదివేవారు. ఏ నాడూ వదలటం చూడలేదు. (అబూ దావూ'ద్, తిర్మిజి'/ ఏకోల్లేఖనం)

١٣٥٣ - [ ٢١ ] ( ضعيف ) (٤٢٦/١)

وَعَنْ نَافِعٍ قَالَ: إِنَّ عَبْدَ اللهِ بْنِ عُمَرَ كَانَ يَرَى ابْنَهُ عُبَيْدَ اللهِ يَتَنَفَّلَ فِيْ السَّفَرِ فَلَا يُنْكِرُ عَلَيْهِ. رَوَاهُ مَالِكٌ .

1353. (21) [1/426- బలహీనం]

నాఫె' (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) తన కుమారుడు 'ఉబైదల్లాహ్‌ను ప్రయాణంలో నఫిల్ నమా'జు చదువుతుండగా చూచి వారించే వారు కాదు, వ్యతిరేకించే వారు కాదు.[360] (మాలిక్)

=====

## ٤٢ - بَابُ الْجُمُعَةِ

## 42. జుమ'అహ్ అధ్యాయం

ప్రతి ముస్లిమ్ - యుక్త వయస్కుని, బుద్ధీ జ్ఞానం గల వాడి, స్థానికుడి, ఆరోగ్యవంతుని - పై జుమ'అహ్

---

359) వివరణ-1351: ప్రయాణంలో ఖ'స్ర్ చేయడానికి కనీసం 48 మైళ్ళు ప్రయాణం చేయాలి. అంత కంటే తక్కువ ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేయరాదు. 48 మైళ్ళ దూరం లేదా అంత కంటే ఎక్కువ దూరం ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేయవచ్చును.

ఇబ్నె 'అబ్బాస్(ర) ఇలాఅన్నారు, ''ఓ మక్కహ్ ప్రజలారా! 48 మైళ్ళ కంటే తక్కువ దూరంలో ఖ'స్ర్ చేయకండి.''

ఇబ్నె 'ఉమర్ మరియు ఇబ్నె 'అబ్బాస్‌లు 48 మైళ్ళ దూరంలో ఖస్ర్ చేసేవారు. రెండు రకా'తులు చదివే వారు. ఉపవాసం ఉండే వారు కాదు. (ఫత్'హుల్ బారీ, బు'ఖారీ)

360) అంటే ప్రయాణంలో నఫిల్, సున్నతులు చదవటం ధర్మ సమ్మతమే. అందువల్ల వారించేవారు కాదు.

నమా'జు ఫ'ర్ద్ గా విధించబడింది. దీన్ని గురించి ఖుర్ ఆన్, 'హదీసు'ల్లో ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) ప్రవచనాలు:

1. జుమ'అహ నమా'జు ప్రతి ముస్లిమ్‌పై సామూహికంగా విధించబడింది. అయితే సేవకులపై, స్త్రీలపై, పిల్లలపై, వ్యాధి గ్రస్తులపై మినహాయించ బడింది. (అబూ దావూ'ద్)

2. అల్లాహ్‌ను, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తిపై జుమ 'అ్హ నమా'జు విధించబడింది. అయితే వ్యాధి గ్రస్తులను, ప్రయాణీ కులను, స్త్రీలను, పిల్లలను, సేవకు లను మినహాయించడం జరిగింది. (దారు ఖుత్నీ)

అకారణంగా జుమ'అ్హ నమాజును వదిలే వ్యక్తి మహా నేరస్తుడు. అదేవిధంగా జుమ'అ్హ నమా'జు వదిలే వ్యక్తి కపటాచారి. ఫర్ద్ నమా'జులకు వర్తించే షరతులే జుమా'హ్ నమా'జుకు కూడా వర్తిస్తాయి. ఇంకా అదనంగా ఈ నాలుగు షరతులు వర్తిస్తాయి: 1. జుమ'అ్హ రోజు ఉండటం, 2. "జుహ్ర్ సమయం ఉండటం, 3. సామూహికంగా ఆచరించటం, 4. నమా'జుకు ముందు ప్రసంగం చేయటం. ఈ షరతులు ఎక్కడ వర్తించినా అక్కడ జుమ'అ్హ తప్పని సరి అవుతుంది. పట్టణం అయినా గ్రామం అయినా సరే.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٣٥٤ - [ ١ ] ( متفق عليه ) (٤٢٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "نَحْنُ الآخِرُوْنَ السَّابِقُوْنَ يَوْمَ الْقِيَامَةِ بَيْدَ أَنَّهُمْ أُوْتُوا الْكِتَابَ مِنْ قَبْلِنَا وَأَوْتِيْنَاهُ مِنْ بَعْدِهِمْ. ثُمَّ هَذَا يَوْمُهُمْ الَّذِيْ فَرَضَ عَلَيْهِمْ يَعْنِي يَوْمُ الْجُمُعَةِ. فَاخْتَلَفُوْا فِيْهِ. فَهَدَانَا اللهُ لَهُ وَالنَّاسُ لَنَا فِيْهِ تَبَعٌ اَلْيَهُوْدُ غَدًا وَالنَّصَارَى بَعْدَ غَدٍ".

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: "نَحْنُ الْآخِرُوْنَ الْأَوَّلُوْنَ يَوْمَ الْقِيَامَةِ وَنَحْنُ أَوَّلُ مَنْ يَّدْخُلُ الْجَنَّةَ بَيْدَ أَنَّهُمْ". وَذَكَرَ نَحْوَهُ إِلَى آخِرِهِ.

1354. (1) [1/427-ఏకీభవితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేము అందరికంటే చివరవచ్చాము. కాని తీర్పు దినంనాడు అందరికంటే ముందు లేపబడతాము. అయితే గ్రంథప్రజలకు మనకంటే ముందు గ్రంథం ఇవ్వబడింది. మనకు వారి తరువాత ఇవ్వబడింది. ఆ తరువాత ఈ శుక్రవారం వారిపై కూడా విధించబడింది.

అంటే శుక్రవారం ఆరాధించటం ప్రతి గ్రంథవహుల వారిపై విధించబడింది. వారు అందులో భేదాభి ప్రాయాలకు గురయ్యారు. అల్లాహ్ మనకు సన్మార్గంపై ఉంచాడు. అందరూ జుమ'అహ్ విషయంలో మన అను చరులు వెనుక ఉన్నారు. యూదులది శనివారం, క్రైస్తవులది ఆదివారం. (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలోఇలా ఉంది, ''ప్రవక్త (స) ప్రవచనం, ''మనం ప్రపంచంలోకి అందరికంటే వెనుక వచ్చాము. కాని తీర్పుదినం నాడు అందరికంటే ముందు ఉంటాం. అందరి కంటే ముందు మనమే స్వర్గంలోకి ప్రవేశిస్తాం. కాని గ్రంథ ప్రజలకు మన కంటే ముందు గ్రంథం లభించింది.

١٣٥٥ - [ ٢ ] ( صحيح ) (٤٢٧/١)

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ عَنْ أَبِيْ هُرَيْرَةَ وَعَنْ حُذَيْفَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ آخِرِ الْحَدِيْثِ: "نَحْنُ الآخِرُوْنَ مِنْ أَهْلِ الدُّنْيَا وَالْأَوَّلُوْنَ يَوْمَ الْقِيَامَةِ الْمَقْضِيِّ لَهُمْ قَبْلَ الْخَلَائِقِ".

1355. (2) [1/427-దృఢం]

మరో ఉల్లేఖనంలో అబూ హురైరహ్ (ర) మరియు హుజైఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ప్రాపంచిక పరంగా మనం ప్రపంచంలోకి అందరికంటే వెనుక వచ్చాము. కాని తీర్పు దినంనాడు మనం అందరికంటే ముందు ఉంటాం. సృష్టితాలన్నింటి కంటే ముందు మన గురించి తీర్పు ఇవ్వడం జరుగుతుంది.

١٣٥٦ - [ ٣ ] ( صحيح ) (٤٢٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ أُدْخِلَ الْجَنَّةَ وَفِيْهِ أُخْرِجَ مِنْهَا. وَلَا تَقُوْمُ السَّاعَةُ لَا فِيْ يَوْمِ الْجُمْعَةِ". رَوَاهُ مُسْلِمٌ .

1356. (3) [1/427-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''సూర్యుడు ఉదయించే దినాలన్నింటి కంటే ఉత్తమ మైనది జుమ'అహ్. ఈ రోజే ఆదమ్ (అ) సృష్టించ బడ్డారు. ఈ రోజే ఆయన్ను స్వర్గంలో ప్రవేశింప జేయటం జరిగింది. ఈ రోజే స్వర్గం నుండి బహిష్క రించటం జరిగింది. ఈ రోజే పునరుత్థానం సంభ విస్తుంది.'' [361] (ముస్లిమ్)

361) వివరణ-1356: జుమ'అహ్ రోజు అన్నిటి కంటే ఉత్తమ మైన రోజు. ఎందుకంటే ఈ రోజే ఆదమ్ (అ)

١٣٥٧ - [ ٤ ] ( متفق عليه ) (٤٢٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ فِيْ الْجُمُعَةِ لَسَاعَةً لَا يُوَافِقُهَا عَبْدٌ مُّسْلِمٌ يَسْأَلُ اللهَ فِيْهَا خَيْرًا إِلَّا أَعْطَاهُ إِيَّاهُ.

وَزَادَ مُسْلِمٌ: "وَهِيَ سَاعَةٌ خَفِيْفَةٌ".

وَفِيْ رِوَايَةٍ لَّهُمَا قَالَ: "إِنَّ فِيْ الْجُمُعَةِ لَسَاعَةً لَا يُوَافِقُهَا مُسْلِمٌ قَائِمٌ يُّصَلِّيْ يَسْأَلُ اللهَ خَيْرًا إِلَّا أَعْطَاهُ إِيَّاه".

1357. (4) [1/427-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ దినంలో ఒక సమయం ఉంది. అందులో ఎవరైనా ముస్లిమ్ దు'ఆ చేస్తే, అల్లాహ్ అతని దు'ఆను స్వీకరిస్తాడు. కోరిన దాన్ని ప్రసాదిస్తాడు. ఆ సమయం చాలా స్వల్పంగా ఉంటుంది." (బు'ఖారీ, ముస్లిమ్)

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: "జుమ'అహ్ రోజు ఒక శుభ ఘడియ ఉంది.

ముస్లిముల్లో, ఎవరికైనా నమా'జు స్థితిలో అది లభిస్తే, కోరిన మేలును అల్లాహ్ ప్రసాదిస్తాడు."

١٣٥٨ - [ ٥ ] ( صحيح ) (٤٢٨/١)

وَعَنْ أَبِيْ بُرْدَةَ بْنِ أَبِيْ مُوْسَى قَالَ: سَمِعْتُ أَبِيْ يَقُوْلُ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ شَأْنِ سَاعَةِ الْجُمُعَةِ: "هِيَ مَا بَيْنَ أَنْ يَّجْلِسَ الْإِمَامُ إِلَى أَنْ تُقْضَى الصَّلَاةُ". رَوَاهُ مُسْلِمٌ .

1358. (5) [1/428-దృఢం]

అబూ బుర్దహ్ (ర) కథనం: మా తండ్రి అబూ మూసా (ర) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను: ప్రవక్త (స) జుమ'అహ్ గురించి ఇలా ప్రవచిస్తూ ఉండగా విన్నాను. "దు'ఆ స్వీకరించబడే ఆ శుభఘడియ ఇమాము ఖుత్బా ఇవ్వడానికి మెంబరుపై ఎక్కినప్పటి నుండి నమా'జు పూర్తయ్యే వరకు ఉంటుంది." [362] (ముస్లిమ్)

---

సృష్టించ బడ్డారు. ఈ రోజే స్వర్గంలో ప్రవేశింపజేయ బడ్డారు. ఈ రోజే పునరుత్థానం సంభవిస్తుంది.

362) వివరణ-1358: అంటే ఖుత్బా ప్రారంభం నుండి నమా'జు ముగిసే వరకు ఆ శుభ ఘడియ ఉంటుంది. ధార్మిక పండితులు ఈ శుభ ఘడియ గురించి 35 అభిప్రాయాలు పేర్కొ న్నారు: 1. జుమా'హ్ రోజు ఉదయం ముఅ'జ్జి'న్ అజా'న్ ఇచ్చి నపుడు, 2. ఉషోదయ కాలం ప్రారంభం నుండి సూర్యాస్త మయం వరకు, 3. 'అస్ర్' సమయం నుండి సూర్యాస్తమయం

రెండవ విభాగం الفصل الثاني

١٣٥٩ - [ ٦ ] ( صحيح ) (٤٢٨/١)

వరకు, 4. ఇమాము మెంబరుపై దిగి నమా'జు కోసం తక్బీరె త'హ్రీమ పలికే వరకు, 5. సూర్యో దయం తరువాత, 6. సూర్యుడు ఉదయించినపుడు, 7. జుమ'అహ్ రోజు చివరి భాగం, 8. సూర్యుడి నీడ వచ్చే వరకు, 9. సూర్యుడు వాలిన తర్వాత నుండి ఒక గజం నీడ వచ్చే వరకు, 10. సూర్యుడు వాలిన తర్వాత జానెడు నీడ నుండి ఒక గజం వరకు, 11. సూర్యుడు నడి నెత్తిన ఉన్నప్పుడు, 12. ముఅ'జ్జి'న్ అజా'న్ ఇచ్చినపుడు, 13. సూర్యుడు వాలిన తర్వాత నుండి జుమా'హ్ నమా'జులో ప్రవేశించే వరకు, 14. సూర్యుడు వాలిన తర్వాత నుండి ఇమాము నమా'జు ముగించే వరకు, 15. సూర్యుడు వాలిన తర్వాత నుండి సూర్యాస్తమయం వరకు, 16. ఇమాము ఖుత్బా కోసం మెంబరుపై ఎక్కినప్పటి నుండి నమా'జు ప్రారంభం అయ్యే వరకు, 17. నమా'జు చదివించి ఇమాము బయటకు వచ్చే వరకు, 18. ఇమాము మెంబరుపై ఎక్కి ప్రసంగం ముగించే వరకు, 19. అజా'న్ నుండి నమా'జు ఆచరించే వరకు, 20. ఇమాము మెంబరుపై కూర్చున్నప్పటి నుండి నమా'జు ముగిసే వరకు, 21. వ్యాపారం హరాం సమయం నుండి హలాల్ అయ్యే వరకు, 22. అజా'న్ సమయంలో, 23. ఖుత్బా ప్రారంభించి ముగించే వరకు, 24. ఇమాము మెంబరుపై ఎక్కి ఖుత్బా ప్రారంభించే వరకు, 25. రెండు ఖుత్బాల మధ్య కూర్చునే టప్పుడు, 26. ఇమాము మెంబరు నుండి దిగి నప్పుడు, 27. తక్బీరె త'హ్రీము నుండి ఇమాము నిలబడే వరకు, 28. తక్బీరె తహ్రీమ్ నుండి నమా'జు ముగిసే వరకు, 29. నమా'జు ముగిసే వరకు, 30. 'అ'స్ర్ సమయం నుండి సూర్యాస్తయం వరకు, 31. 'అ'స్ర్ నమా'జు మధ్యలో, 32. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి 'అస్ర్' చివరి సమయం వరకు, 33. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి ముత్లఖన్, 34. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి చివరి సమయం వరకు, 35. సూర్యుడు అస్తమించేటప్పుడు.

ఇందులో పండితుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. షబె ఖదర్‌లా దీన్నికూడా దాచి ఉంచడం జరిగింది. అందువల్ల ఆసక్తి గలవారు దీన్ని పొందటానికి ఈ సమయాల్లో కృషిచేయాలి.

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: خَرَجْتُ إِلَى الطُّوْرِ فَلَقِيْتُ كَعْبَ الْأَحْبَارِ فَجَلَسْتُ مَعَهُ فَحَدَّثَنِيْ عَنِ التَّوْرَاةِ. وَحَدَّثْتُهُ عَنِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَكَانَ فِيْمَا حَدَّثْتُهُ أَنْ قُلْتُ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ. فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ أُهْبِطَ وَفِيْهِ تِيْبَ عَلَيْهِ وَفِيْهِ مَاتَ وَفِيْهِ تَقُوْمُ السَّاعَةُ. وَمَا مِّنْ دَابَّةٍ إِلَّاوَ هِيَ مُسِيْخَةٌ يَّوْمَ الْجُمُعَةِ. مِنْ حِيْنَ تُصْبِحُ حَتَّى تَطْلُعَ الشَّمْسُ شَفَقًا مِّنَ السَّاعَةِ إِلَّا الْجِنُّ وَالْإِنْسُ وَفِيْهَا سَاعَةٌ لَا يُصَادِفُهَا عَبْدٌ مُّسْلِمٌ وَهُوَ يُصَلِّيْ يَسْأَلُ اللهَ شَيْئًا إِلَّا أَعْطَاهُ إِيَّاهَا. قَالَ كَعْبٌ: ذَلِكَ فِيْ كُلِّ سَنَةٍ يَّوْمٌ. فَقُلْتُ: بَلْ فِيْ كُلِّ جُمُعَةٍ. قَالَ فَقَرَأَ كَعْبٌ التَّوْرَاةَ. فَقَالَ: صَدَقَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. قَالَ أَبُوْ هُرَيْرَةَ: لَقِيْتُ عَبْدَاللهِ بْنِ سَلَامٍ فَحَدَّثْتُهُ بِمَجْلِسِيْ مَعَ كَعْبٍ وَمَا حَدَّثْتُهُ فِيْ يَوْمِ الْجُمُعَةِ. فَقُلْتُ لَهُ: قَالَ كَعْبٌ: ذَلِكَ كُلِّ سَنَةٍ يَوْمٌ؟ قَالَ عَبْدُ اللهِ بْنِ سَلَامٍ:كَذَبَ كَعْبٌ. فَقُلْتُ لَهُ: ثُمَّ قَرَأَ كَعْبٌ التَّوْرَاةَ. فَقَالَ: بَلْ هِيَ فِيْ كُلِّ جُمُعَةٍ. فَقَالَ عَبْدُ اللهِ بْنُ سَلَامٍ: صَدَقَ كَعْبٌ. ثُمَّ قَالَ عَبْدُاللهِ بْنِ سَلَامٍ: قَدْ عَلِمْتُ أَيَةَ سَاعَةٍ هِيَ. قَالَ أَبُوْ هُرَيْرَةَ فَقُلْتُ لَهُ: فَأَخْبَرَنِيْ بِهَا. فَقَالَ عَبْدُاللهِ بْنُ سَلَامٍ: هِيَ آخِرُ سَاعَةٍ فِيْ يَوْمِ الْجُمُعَةِ. قَالَ أَبُوْ هُرَيْرَةَ: فَقُلْتُ: وَكَيْفَ تَكُوْنُ آخِرُ سَاعَةٍ فِيْ يَوْمِ الْجُمُعَةِ وَقَدْ قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُصَادِفُهَا عَبْدٌ مُّسْلِمٌ وَهُوَ يُصَلِّيْ وَتِلْكَ السّاعة لَا يُصَلِّىْ فِيْهَا؟ "فَقَالَ عَبْدُاللهِ بْنِ سَلَامٍ: أَلَمْ يَقُلْ رَّسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ جَلَسَ مَجْلِسًا يَّنْتَظِرُ الصَّلَاةَ فَهُوَ فِيْ صَلَاةٍ حَتَّى يُصَلِّيَ؟" قَالَ أَبُوْ هُرَيْرَةَ: فَقُلْتُ: بَلَى. قَالَ: فَهُوَ ذَالِكَ. رَوَاهُ مَالِكٌ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَرَوَى أَحْمَدُ إِلَى قَوْلِهِ: صَدَقَ كَعْبٌ .

1359. (6) [1/428-దృఢం]

అబూ హురైరహ్‌ (ర) కథనం: నేను 'తూర్‌ కొండపైకి వెళ్ళి నపుడు క'అబ్‌ అ'హ్బార్‌ను కలిశాను. నేను అతని వద్ద కూర్చున్నాను. అతను నాకు తౌరాతు విషయాలను వినిపించ సాగారు, నేనతనికి ప్రవక్త (స) యొక్క 'హదీసు'లను వినిపించసాగాను. వాటిలో ఒక 'హదీసు' ఇలా ఉంది, ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు ఉదయించే దినాలలో అన్నిటి కంటే ఉత్తమమైనది జుమ'అహ్‌ రోజు. ఈ రోజే ఆదమ్‌ (అ) సృష్టించబడ్డారు. ఈ నాడే అతన్ని స్వర్గంనుండి భూమిపైకి దించటం జరిగింది, ఈ నాడే అతని పశ్చాత్తాపం అంగీక రించబడింది. ఈనాడే అతను మర ణించారు. ఈరోజే పునరుత్థానం సంభవిస్తుంది. ప్రతిప్రాణి జుమ'అహ్‌ రోజు సూర్యోదయం అయ్యేవరకు చెవియొగ్గి ఎక్కడ

పునరుత్థానం సంభవిస్తుందో అని భయంతో వేచి ఉంటారు. అయితే జిన్నులు మరియు మానవులు తప్ప. ఇంకా ఈ జుమ'అహ్ దినంలో ఒక శుభఘడియ ఉంది. ఏ ముస్లిమ్‌కైనా నమా'జు స్థితిలో లభించి, అల్లాహ్‌ను ప్రార్థిస్తే, అల్లాహ్ తప్పకుండా అతని కోరి కను స్వీకరించి కోరింది ప్రసాదిస్తాడు,' అని అన్నాను. అదివిని క'అబ్'అ'హ్‌బార్ శుభఘుడియ ప్రతిశుక్రవారం వస్తుందా?' అని అన్నాడు. అప్పుడు క'అబ్ అ'హ్‌బార్ తౌరాతు చదివి ప్రవక్త (స) సత్యం పలికారు, అంటే ప్రతి వారం జుమ'అహ్ రోజు వస్తుందని' అన్నారు.

ఆ తరువాత నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌ను కలిశాను. జుమ'అహ్ లోని శుభఘుడియ గురించి నాకూ క'అబ్ అ'హ్‌బార్‌కూ మధ్య జరిగిన చర్చను గురించి ప్రస్తావించాను. ఇంకా ఇది సంవత్సరంలో ఒకసారి ఉంటుందని క'అబ్ అ'హ్‌బార్ అన్నారు' అని అన్నాను. అది విని అబ్దుల్లాహ్ బిన్ సలామ్ కఅబ్ అ'హ్‌బార్ తప్పు పలికారు' అని అన్నారు.

ఆ తరువాత నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌తో క'అబ్, తౌరాతు చదివి ఆ శుభఘుడియ ప్రతివారం జుమ'అహ్ రోజు వస్తుందని తెలిపారు' అని చెప్పాను. అది విని 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, క'అబ్ సత్యం పలికాడు' అని అన్నారు. ఆ తరువాత 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఈ శుభఘుడియ ఎప్పుడు వస్తుందో నాకు తెలుసు' అని అన్నారు. అప్పుడు నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌తో ఆ శుభఘుడియను గురించి నాకు తెలియజెయ్యండి, పిసినారితనం చూపకండి' అని అన్నాను. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ఆ శుభ ఘుడియ జుమ'అహ్ రోజు చివరి భాగంలో ఉంది' అని అన్నారు. దానికి నేను అతనితో ఈ శుభఘుడియ జుమ 'అహ్ రోజు చివరి భాగంలోఎలా ఉంటుంది. ప్రవక్త (స) ఒక ముస్లిమ్ నమా'జు స్థితిలో ఉండాలి' అని అన్నారు. ఈ చివరి భాగంలో నమా'జు చదవడం నిషిద్ధం' అని అన్నాను. దానికి 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ప్రవక్త (స) నమా'జుకు వేచి ఉన్నవ్యక్తి నమా'జులో ఉన్నట్టు అని అనలేదా? అంటే నమా'జు గురించి ఎదురు చూడటం నమా'జులో ఉన్నట్టే కదా?' అని అన్నారు. దానికి నేను 'అవును ప్రవక్త(స) ఇలా ప్రవచించారు' అని అన్నాను. దానికి 'అబ్దుల్లాహ్ బిన్

సలామ్ నమా'జులో ఉండటం అంటే నమా'జుకు వేచి ఉండటం అని అర్థం' అని అన్నారు. (మాలిక్, అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి', అ'హ్మద్)

١٣٦٠ - [ ٧ ] ( صحيح ) (٤٢٩/١)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِلْتَمِسُوْا السَّاعَةَ الَّتِيْ تُرْجَى فِيْ وَيَوْمِ الْجُمُعَةِ بَعْدَ الْعَصْرِإِلَى غَيْبُوْبَةِ الشَّمْسِ". رَوَاهُ التِّرْمِذِيُّ .

1360. (7) [1/429-దృఢం]

అనస్(ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం,''దు'ఆస్వీకార యోగ్యం పొందే శుభ ఘడియను అన్వేషించండి. ఆ శుభ ఘడియ జుమ'అహ్ రోజు 'అ'స్ర్ తరువాత నుండి సూర్యాస్తమయం వరకు ఉంటుంది.'' (తిర్మిజి')

١٣٦١ - [ ٨ ] ( صحيح ) (٤٢٩/١)

وَعَنْ أَوْسِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنْ أَفْضَلِ أَيَّامِكُمْ يَوْمَ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ قُبِضَ وَفِيْهِ النَّفْخَةُ فَأَكْثِرُوْا عَلَيَّ مِنَ الصَّلَاةِ فِيْهِ فَإِنَّ صَلَاتَكُمْ مَعْرُوْضَةٌ عَلَيَّ". فَقَالُوْا: يَا رَسُوْلَ اللهِ وَكَيْفَ تُعْرَضُ صَلَاتُنَا عَلَيْكَ وَقَدْ أَرِمْتَ؟ قَالَ: يَقُوْلُوْنَ: بَلِيْتَ قَالَ: "إِنَّ اللهَ حَرَّمَ عَلَى الْأَرْضِ أَجْسَادَ الْأَنْبِيَاءِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1361. (8) [1/429-దృఢం]

ఔస్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స), "మీ దినాల్లో అన్నిటి కంటే ఉత్తమమైనది జుమ'అహ్ దినం. జుమ'అహ్ రోజే ఆదమ్ (అ) జన్మించారు. ఈ దినం నాడే, ఆదమ్ (అ) మరణించారు, ఈ దినం నాడే, పునరుత్థానం సంభవిస్తుంది. అందువల్ల ఈ దినం నాడు మీరు నాపై అత్యధికంగా దరూద్ పంపండి. మీ దరూద్ నాకు అందజేయబడుతుంది' అని అన్నారు. దానికి ప్రజలు మేము పంపిన దరూద్ తమకు ఎలా అందుతాయి, అప్పటికి తమరు మరణించి ఉంటారు కదా, తమరి శరీరం క్రుళ్ళి క్రుశించి ఉంటుంది కదా?' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్ ప్రవక్తల శరీరాలను భూమిపై నిషేధించాడు' అని సమాధానం ఇచ్చారు.[363] (అబూ దావూ'ద్, నసాయి', ఇబ్నె మాజహ్, దార్మి, బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

---

363) వివరణ-1361: ఈ 'హదీసు' ద్వారా జుమ'అహ్ రోజు విశేషం నిరూపించబడింది. జుమ'అహ్ రోజు అత్యధికంగా

١٣٦٢ - [ ٩ ] ( لم تتم دراسته ) (١/٤٣٠)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْيَوْمُ الْمَوْعُوْدُ يَوْمُ الْقِيَامَةِ. وَالْيَوْمُ الْمَشْهُوْدُ يَوْمُ عَرَفَةَ. وَالشَّاهِدُ يَوْمُ الْجُمُعَةِ. وَمَا طَلَعَتِ الشَّمْسُ وَلَا غَرَبَتْ عَلَى يَوْمٍ أَفْضَلَ مِنْهُ فِيْهِ سَاعَةٌ لَا يُوَافِقُهَا عَبْدٌ مُّؤْمِنٌ يَدْعُوْ اللهُ بِخَيْرٍ إِلَّا اسْتَجَابَ اللهُ لَهُ. وَلَا يَسْتَعِيْذُ مِنْ شَيْءٍ إِلَّا أَعَاذَهُ مِنْهُ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا يُعْرَفُ إِلَّا مِنْ حَدِيْثِ مُوْسَى بْنِ عُبَيْدَةَ وَهُوَ يُضَعَّفُ.

1362. (9) [1/430-అపరిశోధితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మౌ'ఊద్ దినం అంటే తీర్పుదినం అని అర్థం. మష్ 'హూద్ దినం అంటే 'అరఫహ్' రోజు అంటే 'జుల్ 'హిజ్జ'హ్ 9వ తేదీ. షాహిద్ అంటే జుమ'అహ్ రోజు. జుమ'అహ్ కన్నా ఉత్తమ మైన దినం లేదు. ఈ జుమ'అహ్ రోజు ఒక శుభ ఘడియ ఉంది. ఇది లభించిన ముస్లిమ్ అల్లాహ్‌ను ఉత్తమ వస్తువు అర్థిస్తే, అల్లాహ్ తప్పకుండా ప్రసా దిస్తాడు. దేన్నుండైనా శరణు కోరితే దాన్నుండి శరణు ప్రసాదిస్తాడు."[364] (అ'హ్మద్, తిర్మిజి')

అయితే ఇది మాకు కేవలం మూసా బిన్ 'ఉబైదీ ద్వారా లభించింది. అతడు బలహీనమైన ఉల్లేఖన కర్త. ('దయీఫ్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٣٦٣ - [ ١٠ ] ( حسن ) (١/٤٣٠)

عَنْ أَبِيْ لُبَابَةَ بْنِ عَبْدِ الْمُنْذِرِ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِنَّ يَوْمَ الْجُمُعَةِ سَيِّدُ الْأَيَّامِ وَأَعْظَمُهَا عِنْدَ اللهِ وَهُوَ أَعْظَمُ عِنْدَ اللهِ مِنْ يَّوْمِ الْأَضْحَى وَيَوْمِ الْفِطْرِ فِيْهِ خَمْسُ خَلَالٍ: خَلَقَ اللهُ فِيْهِ آدَمَ وَأَهْبَطَ اللهُ فِيْهِ آدَمَ إِلَى الْأَرْضِ وَفِيْهِ تَوَفَّي اللهُ آدَمَ وَفِيْهِ سَاعَةٌ لَا يَسْأَلُ الْعَبْدُ فِيْهَا شَيْئًا إِلَّا أَعْطَاهُ مَا لَمْ يَسْأَلْ حَرَامًا وَفِيْهِ تَقُوْمُ السَّاعَةُ مَا مِنْ مَّلَكٍ مُّقَرَّبٍ وَّلَا سَمَاءٍ وَّلَا أَرْضٍ وَّلَا رِيَاحٍ وَّلَا جِبَالٍ وَّلَا بَحْرٍ إِلَّا هُوَ مُشْفِقٌ مِّنْ يَوْمِ الْجُمُعَةِ" . رَوَاهُ ابْنُ مَاجَهُ .

---

ప్రవక్త (స) పై దరూద్ పఠించాలి. ప్రవక్తలకు సమాధుల్లో బర్‌జఖ్ జీవితం ప్రసాదించబడింది.

364) వివరణ-1362: ఖుర్ఆన్‌లోని సూరహ్ బురూజ్ (85) లో ఉంది. ప్రవక్త (స) వల్ యౌమిల్ మౌ'ఊద్ అంటే తీర్పుదినమని, షాహిద్ అంటే జుమఅహ్ 'రోజని, మష్హూద్ అంటే 'అరఫహ్ రోజని వ్యాఖ్యానించారు.

1363. (10) [1/430-ప్రామాణికం]

అబూ లుబాబహ్ బిన్ 'అబ్దుల్ మున్జి'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''దినాలన్నింటికీ జుమ'అహ్ రోజు నాయకుని వంటిది. ఇంకా అల్లాహ్ (త) వద్ద దినాలన్నిటి కంటే పెద్దది. ఇంకా'ఈదుల్ ఫి'త్ర్ మరియు 'ఈదుల్ అ'ద్హా కంటే పెద్ద దినం. ఈ రోజే 5 సంఘటనలు జరిగాయి: 1. ఈ రోజే అల్లాహ్(త) ఆదమ్ (అ)ను సృష్టించాడు, 2. ఈ రోజే భూమిపై దించాడు, 3. ఈ రోజే ఆదమ్ (అ) మరణించారు, 4. ఈరోజులో ఒక శుభఘడియ ఉంది. దాసుడు అందులో ధర్మసమ్మత మైన విషయం అర్థిస్తే, అల్లాహ్ తప్పకుండా ప్రసా దిస్తాడు. 5. ఈ రోజే పునరుత్థానం సంభ విస్తుంది. జుమ'అహ్ రోజు, అల్లాహ్(త)కు సన్నిహితు లైన దైవ దూతలు, భూమ్యాకాశాలు, గాలి, పర్వతాలు, సము ద్రాలు, అన్నీ భయంతో వణుకుతూ ఉంటాయి, ఎక్కడ పునరుత్థానం సంభవిస్తుందోనని. (ఇబ్నె మాజహ్)

١٣٦٤ - [ ١١ ] ( حسن ) (٤٣١/١)

وَرَوَى أَحْمَدُ عَنْ سَعْدِ بْنِ عُبَادَةَ: أَنَّ رَجُلًا مِّنَ الْأَنْصَارِ أَتَى النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالَ: أَخْبِرْنَا عَنْ يَوْمِ الْجُمُعَةِ مَاذَا فِيْهِ مِنَ الْخَيْرِ؟ قَالَ: " فِيْهِ خَمْسُ خِلَالٍ". وَسَاقَ الْحَدِيْثَ.

1364. (11) [1/431-ప్రామాణికం]

అ'హ్మద్ కూడా స'అద్ బిన్ ఉబాదహ్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు. అందులో ఇలా ఉంది, ''ఒక అన్సారీ ప్రవక్త (స) వద్దకు వచ్చి, ఓప్రవక్తా! జుమ'అహ్ ప్రత్యేకతలను వివరించండి' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) ఇతర దినాల్లో జరగని ఐదు విషయాలు జుమ'అహ్ రోజు జరిగాయి, అని అన్నారు.

١٣٦٥ - [ ١٢ ] ( ضعيف ) (٤٣١/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قِيْلَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم: لِأَيِّ شَيْءٍ سُمِّيَ يَوْمُ الْجُمُعَةِ؟ قَالَ: "لِأَنَّ فِيْهَا طُبِعَتْ طِيْنَةُ أَبِيْكَ آدَمَ. وَفِيْهَا الصَّعْقَةُ وَالْبَعْثَةُ. وَفِيْهَا الْبَطْشَةُ. وَفِيْ آخِرِ ثَلَاثِ سَاعَاتٍ مِّنْهَا سَاعَةٌ مَّنْ دَعَا اللهُ فِيْهَا اسْتُجِيْبَ لَهُ". رَوَاهُ أَحْمَدُ .

1365. (12) [1/431-బలహీనం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స)ను జుమ'అహ్ రోజుకు జుమ'అహ్ అని ఎందుకు పేరు పెట్టబడిందని ప్రశ్నించడం జరిగింది. దానికి, 'జుమ

'అహ్ రోజే మట్టి కలపడం జరిగింది. ఈ రోజే బాకా ఊదడం జరుగుతుంది. దానివల్ల సృష్టితాలన్నీ మరణిస్తాయి. ఈ రోజే అందరినీ సజీవ పరచటం జరుగుతుంది. ఈ రోజే పునరుత్థానం సంభ విస్తుంది. ఇంకా ఈ రోజు చివరి మూడు ఘడియల్లోని ఒక ఘడియలో అల్లాహ్‌ను ఏది కోరినా తప్పకుండా ఇవ్వటం జరుగుతుంది. (అ'హ్మద్)

١٣٦٦ - [ ١٣ ] ( صحيح ) (٤٣١/١)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَكْثِرُوْا الصَّلَاةَ عَلَيَّ يَوْمَ الْجُمُعَةِ. فَإِنَّهُ مَشْهُوْدٌ تَشْهَدُهُ الْمَلَائِكَةُ وَإِنَّ اَحَدًا لَنْ يُّصَلِّيْ عَلَيَّ إِلَّا عُرِضَتْ عَلَيَّ صَلَاتُهُ حَتَّى يَفْرُغَ مِنْهَا". قَالَ: قُلْتُ: وَبَعْدَ الْمَوْتِ؟ قَالَ: "إِنَّ اللهَ حَرَمَ عَلَى الْأَرْضِ أَنْ تَأْكُلَ أَجْسَادَ الْأَنْبِيَاءِ فَنَبِيُّ اللهِ حَيٌّ يُرْزَقُ". رَوَاهُ ابْنُ مَاجَهُ .

1366. (13) [1/431-దృఢం]

అబూ దర్‌దా' (ర) కథనం: ప్రవక్త (స), "మీరు జుమ 'అహ్ రోజు నాపై అత్యధికంగా దరూద్ పంపుతూ ఉండండి. ఎందుకంటే ఇది హా'జరయ్యే దినం, దైవదూతలు ఇందులో హా'జరౌతారు. మీలో ఎవరు జుమ'అహ్ రోజు నాపై దరూద్ పంపినా నాకు అంద జేయడం జరుగుతుంది' అని అన్నారు. దానికి నేను తమరు మరణించిన తరువాత కూడా దరూద్ అంద జేయడం జరుగుతుందా' అని విన్నవించు కున్నాను. దానికి ప్రవక్త (స), అవును, అల్లాహ్(త) ప్రవక్తల శరీరాలను భూమిపై నిషేధించాడు. అయితే ప్రవక్త (స) సమాధిలో సజీవంగా ఉన్నారు. అతనికి ఆహారం లభిస్తుంది." (ఇబ్నె మాజహ్)

١٣٦٧ - [ ١٤ ] ( حسن ) (٤٣١/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍوقَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ مُّسْلِمٍ يَّمُوْتُ يَوْمَ الْجُمُعَةِ أَوْ لَيْلَةَ الْجُمُعَةِ إِلَّا وَقَاهُ اللهُ فِتْنَةَ الْقَبْرِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَلَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ .

1367. (14) [1/431-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ మరియు గురువారం (జుమేరాత్) రోజు చనిపోయిన వారిని అల్లాహ్ సమాధి పరీక్షల నుండి, శిక్షల నుండి రక్షిస్తాడు." (అ'హ్మద్, తిర్మిజి' / ఏకోల్లేఖనం దీని ఆధారాలు సరిగ్గా లేవు).

١٣٦٨ - [ ١٥ ] ( صحيح ) (٤٣٢/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّهُ قَرَأَ: (اَلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ-٥: ٣) الآية وَعِنْدَهُ يَهُوْدِيٌّ. فَقَالَ: لَوْ نَزَلَتْ هَذِهِ الْآيَةُ عَلَيْنَا لَاتَّخَذْنَاهَا عِيْدًا. فَقَالَ ابْنُ عَبَّاسٍ: فَإِنَّهَا نَزَلَتْ فِيْ يَوْمِ عِيْدَيْنِ فِيْ وَيَوْمِ جُمُعَةٍ وَيَوْمِ عَرَفَةَ. رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ .

1368. (15) [1/432-దృఢం]

ఇబ్నె'అబ్బాస్ (ర) ''అల్ యౌమ అక్మల్తు లకుమ్ దీనకుమ్'' (అల్ మాయిదహ్, 5:3) చివరి వరకు పఠించారు. అప్పుడు అతని వద్ద ఒక యూదుడు కూర్చొని ఉన్నాడు. అది విని, అతడు ఈ ఆయతు ఒకవేళ మా యూదులపై అవతరించ బడితే, అది అవతరించిన దినాన్ని పండుగ చేసుకుంటాం' అని అన్నాడు. దానికి ఇబ్నె'అబ్బాస్ (ర) ఈ ఆయతు రెండు పండుగలనాడు అవతరించబడింది. అంటే జుమ 'అహ్ మరియు జు'ల్'హిజ్జహ్ 9వ తేదీనాడు అని అన్నారు. [365] (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

١٣٦٩ - [ ١٦ ] ( ضعيف ) (٤٣٢/١)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا دَخَلَ رَجَبُ قَالَ: "اَللَّهُمَّ بَارِكْ لَنَا فِيْ رَجَبَ وَشَعْبَانَ وَبَلِّغْنَا رَمَضَانَ" .قَالَ: وَكَانَ يَقُوْلُ: "لَيْلَةُ الْجُمُعَةِ لَيْلَةٌ أَغَرُّوَيَوْمُ الْجُمُعَةِ يَوْمٌ أَزْهَرُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ .

1369. (16) [1/432-బలహీనం]

అనస్ (ర) కథనం: రజబ్ నెల ప్రారంభం అయితే ప్రవక్త (స) ఈ దు'ఆ చదివేవారు. ''అల్లాహుమ్మ బారిక్ లనా ఫీ రజబిన్ వ ష'అబాన్, వ బల్లి'గ్ లనా రమ'దాన్ ." - 'ఓ అల్లాహ్! రజబ్ మరియు ష'అబాన్లలో మాకు శుభం ప్రసాదించు మరియు మమ్మల్ని రమ'దాన్లోకి

365) వివరణ-1368: ఖుర్ఆన్లో: ''....ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీ కొరకు అల్లాహ్ కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా ఆమోదించాను''...(అల్ మాయిదహ్, **5:3**).

ఈ ఆయతును ఇబ్నె అబ్బాస్ (ర) ఒక యూదుని ముందు పఠించారు. దానికి ఆ యూదుడు ఈ ఆయత్ మా యూదులపై అవతరిస్తే, మేము ఈ దినాన్ని సంతోషకరమైన పండుగ దినంగా చేసుకుంటాము' అని అన్నాడు. అప్పుడు ఇబ్నె 'అబ్బాస్ (ర) ఈ శుభ ఆయతు రెండు పండుగ దినాల్లోనూ అవతరించింది, అంటే జుమ'అహ్ నాడు, జు'ల్ 'హిజ్జహ్ 9 వ తేదీనాడు అని అన్నారు.(తిర్మిజి')

చేర్చు." ఇంకా జుమ'అహ్ రాత్రి వెలుగు రాత్రి, జుమ'అహ్ దినం మెరిసే దినం' అని అనేవారు. (బైహఖీ -ద'అవాతుల్ కబీర్)

=====

## ٤٣ - بَابُ وُجُوْبِهَا

## 43. జుము'అహ్ విధింపు

జుము'అహ్ నమా'జు తప్పనిసరి విధి. దీన్ని విధించబడటం గురించి ఖుర్ఆన్, 'హదీసు'ల్లో ఆధారాలు ఉన్నాయి. జుమ 'అహ్ ను తిరస్కరించిన వారు అవిశ్వాసానికి గురవుతారు. అల్లాహ్ ఆదేశం: "ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము 'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకోగలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!" (అల్ జుము'అహ్, **62:9**)

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٣٧٠ - [ ١ ] ( صحيح ) (٤٣٣/١)

عَنِ ابْنِ عُمَرَ وَأَبِيْ هُرَيْرَةَ أَنَّهُمَا قَالَا: سَمِعْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ عَلَى أَعْوَادِ مِنْبَرِهِ: "لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ وَّدْعِهِمُ الْجُمُعَاتِ أَوْ لَيَخْتِمَنَّ اللهُ عَلَى قُلُوْبِهِمْ ثُمَّ لَيَكُوْنَنَّ مِنَ الْغَافِلِيْنَ". رَوَاهُ مُسْلِمٌ.

1370. (1) [1/433-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ మరియు అబూ హురైరహ్ (ర)ల కథనం: ప్రవక్త (స) కట్టె మెంబరుపై ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రజలు జుమ 'అహ్ చదవకుండా ఉండరాదు. లేకపోతే అల్లాహ్ వారి హృదయాలపై సీలువేస్తాడు. మరియు వారు ఏమరు పాటుకు గురైన వారిలో చేరిపోతారు." [366] (ముస్లిమ్)

### రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٣٧١ - [ ٢ ] ( صحيح ) (٤٣٣/١)

عَنْ أَبِيْ الْجَعْدِ الضَّمَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَرَكَ ثَلَاثَ جُمَعٍ تَهَاوُنَا بِهَا طَبَعَ اللهُ عَلَى قَلْبِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارَمِيُّ.

---

366) వివరణ-1370: జుమ'అహ్ నమా'జు తప్పనిసరి విధి. అకారణంగా వదలకూడదు. అందువల్ల ప్రవక్త (స) జుమ'అహ్ జమా'అత్‌ను వదలకూడదని అన్నారు. అకారణంగా వదలివేస్తే అల్లాహ్ వారి హృదయాలపై కాపట్య సీలువేస్తాడు. వారు ఏమరుపాటుకు గురైన వారిలో చేరిపోతారు.

1371. (2) [1/433-దృఢం]

అబీ జ'అద్ 'దమరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "సోమరితనం వల్ల వరుసగా మూడు జుమ'అలు వదలి వేసిన వాడిహృదయంపై అల్లాహ్ సీలువేస్తాడు."(అబూ దావూద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్, దార్మీ)

١٣٧٢ - [ ٣ ] ( صحيح ) (٤٣٣/١)

وَرَوَاهُ مَالِكٌ عَنْ صَفْوَانَ بْنِ سُلَيْمٍ .

1372. (3) [1/433-దృఢం]

సఫ్వాన్ బిన్ సులైమ్ (ర) కథనం (మాలిక్)

١٣٧٣ - [ ٤ ] ( صحيح ) (٤٣٤/١)

وَرَوَاهُ أَحْمَدُ عَنْ أَبِيْ قَتَادَةَ .

1373. (4) [1/434-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం. (అ'హ్మద్)

١٣٧٤ - [ ٥ ] ( ضعيف ) (٤٣٤/١)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَرَكَ الْجُمُعَةَ مِنْ غَيْرِ عُذْرٍ فَلْيَتَصَدَّقْ بِدِيْنَارٍ. فَإِنْ لَّمْ يَجِدْ فَبِنِصْفِ دِيْنَارٍ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ .

1374. (5) [1/434-బలహీనం]

సమురహ్ బిన్ జున్దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "అకారణంగా జుమ'అహ్ వదలిన వ్యక్తి పరిహారంగా ఒక దీనార్ దానం చేయాలి. ఒకవేళ ఒక దీనార్ లేకపోతే సగం దీనార్ దానం చేయాలి." (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

١٣٧٥ - [ ٦ ] ( ضعيف ) (٤٣٤/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم: "اَلْجُمُعَةُ عَلَى مَنْ سَمِعَ النِّدَاءَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1375. (6) [1/434- బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ అజా'న్ విన్న ప్రతి వ్యక్తిపై జుమ'అహ్ నమా'జ్ తప్పనిసరివిధి."(అబూ దావూ'ద్)

١٣٧٦ - [ ٧ ] ( ضعيف جدا ) (٤٣٤/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اَلْجُمُعَةُ عَلَى مَنْ آوَاهُ اللَّيْلُ إِلَى أَهْلِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ إِسْنَادُهُ ضَعِيْفٌ.

1376. (7) [1/434-అతి బలహీనం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి వరకు తన ఇంటికి రాగలిగే వ్యక్తిపై జుమ'అహ్ తప్పనిసరి విధి." [367] (తిర్మిజి'/ఆధారాలు బలహీనం)

١٣٧٧ - [ ٨ ] ( ضعيف ) (٤٣٤/١)

وَعَنْ طَارِقِ بْنِ شِهَابٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجُمُعَةُ حَقٌّ وَاجِبٌ عَلَى كُلِّ مُسْلِمٍ فِيْ جَمَاعَةٍ إِلَّا عَلَى أَرْبَعَةٍ: عَبْدٍ مَّمْلُوْكٍ أَوْ امْرَأَةٍ أَوْ صَبِيٍّ أَوْ مَرِيْضٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَفِيْ شَرْحِ السُّنَّةِ بِلَفْظِ الْمَصَابِيْحِ عَنْ رَجُلٍ مِّنْ بَنِيْ وَائِلٍ.

1377. (8) [1/434-బలహీనం]

'తారిఖ్ బిన్ షిహాబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి ముస్లిమ్‌పై జుమ'అహ్ సామూహికంగా తప్పనిసరి విధి. కాని ఈ నలుగురిపై తప్పనిసరి కాదు: 1. సేవకులు, 2. స్త్రీలు, 3. యుక్త వయస్సుకు చేరని యువకులు, 4. వ్యాధిగ్రస్థులు" (అబూ దావూద్, షర'హ్ సున్నహ్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٣٧٨ - [ ٩ ] ( صحيح ) (٤٣٥/١)

عَنِ ابْنِ مَسْعُوْدٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ لِقَوْمٍ يَتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ: "لَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ رَجُلًا يُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ أُحْرِقَ عَلَى رِجَالٍ يَتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ بُيُوْتَهِمْ". رَوَاهُ مُسْلِمٌ

1378. (9) [1/435-దృఢం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ నమా'జుకు రాకుండా ఉండేవారిగురించి మాట్లాడుతూ, ఒక వ్యక్తిని ప్రజలకు నమా'జు చదివించడానికి నియమించి, నమా'జుకు రానివారి ఇళ్ళను తగలబెడదామని అనుకుంటున్నాను' అని అన్నారు. (ముస్లిమ్)

١٣٧٩ - [ ١٠ ] ( ضعيف ) (٤٣٥/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ تَرَكَ الْجُمُعَةَ مِنْ غَيْرِ ضَرُوْرَةٍ كُتِبَ مُنَافِقًا فِيْ كِتَابٍ لَّا يُمْحَى وَلَا يُبَدَّلُ". وَفِيْ بَعْضِ الرِّوَايَاتِ ثَلَاثًا. رَوَاهُ الشَّافِعِيُّ.

---

367) వివరణ-1376: అంటే ఒకవేళ ఎవరైనా జుమ'అహ్ జరగని ప్రాంతంలో ఉండి, ఒకవేళ జుమ'అహ్ చదవడానికి జుమ'అహ్ జరిగే మరోప్రాంతానికి వెళ్ళి తిరిగి సాయంత్రంవరకు చేరుకోగలిగే వ్యక్తిపై జుమ'అహ్ తప్పని సరివిధి. అంత కంటే ఎక్కువ దూరం ఉంటే తప్పనిసరికాదు.

1379. (10) [1/435-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అకారణంగా మూడు జుమ'అహ్ లు వదలి వేసిన వ్యక్తి కపటాచారి (మునాఫిఖ్) గా వ్రాయబడతాడు. దాన్ని చెరపడంగాని, మార్చడంగాని జరుగదు." (షాఫయీ)

١٣٨٠ - [ ١١ ] (ضعيف) (٤٣٥/١)

وَعَنْ جَابِرٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَعَلَيْهِ الْجُمُعَةُ يَوْمَ الْجُمُعَةِ إِلَّا مَرِيْضٌ أَوْ مُسَافِرٌ أَوْ صَبِيٌّ أَوْ مَمْلُوْكٌ فَمَنِ اسْتَغْنَى بَلَهْوٍ أَوْ تِجَارَةٍ اسْتَغْنَى اللهُ عَنْهُ وَاللهُ غَنِيٌّ حَمِيْدٌ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

1380. (11) [1/435-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "అల్లాహ్ ను, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తిపై జుమ'అహ్ రోజు నమా'జువిధించబడింది. కాని రోగి లేదా ప్రయాణీకుడు, లేదా యుక్త వయస్సుకు చేరని పిల్లలు, సేవకులు మొదలైన వారిపై తప్పని సరి విధికాదు. ఆటపాటల వల్ల, వ్యాపారం వల్ల, అశ్రద్ధ వల్ల నమా'జు వదలే వారి పట్ల అల్లాహ్(త) కూడా అశ్రద్ధగా ప్రవర్తిస్తాడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు, గొప్పవాడూను. (దారు ఖుతునీ)

=====

## ٤٤ - بَابُ التَّنْظِيْفِ وَالتَّبْكِيْرِ

## 44. పరిశుభ్రత (స్నానాలు) మరియు (నమా'జు కోసం) త్వరగా వెళ్ళడం

జుమ'అహ్ రోజు గొప్పశుభదినం. జుము'అహ్ నమా'జు కోసం వెంట్రుకలు కత్తిరించటం, గోళ్ళు కత్తిరించటం, స్నానం చేయడం, పరిశుభ్రమైన దుస్తులు ధరించటం, మిస్వాక్ చేయడం, సువాసన పులుము కోవటం మొదలైనవి అభిలషణీయం.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٣٨١ - [ ١ ] ( صحيح ) (٤٣٦/١)

عَنْ سَلْمَانَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَغْتَسِلُ رَجُلٌ يَوْمَ الْجُمُعَةِ وَيَتَطَهَّرُ مَا اسْتَطَاعَ مِنْ طُهْرٍ وَيَدَّهِنُ مِنْ دُهْنِهِ أَوْ يَمَسُّ مِنْ طِيْبِ بَيْتِهِ. ثُمَّ يَخْرُجُ فَلَا يُفَرِّقُ بَيْنَ اثْنَيْنِ. ثُمَّ يُصَلِّي مَا كُتِبَ لَهُ. ثُمَّ يُنْصِتُ إِذَا تَكَلَّمَ الْإِمَامُ إِلَّا غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى". رَوَاهُ الْبُخَارِيُّ .

1381. (1) [1/436-దృఢం]

సల్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానంచేసి, పరిశుభ్రంగా తయారై,

సువాసన పులుము కొని జుమ'అహ్ నమా'జు కోసం బయలు దేరి, మస్జిద్‌లోకి చేరి, ఇద్దరు వ్యక్తులను వేరు చేయకుండా, సాధ్యమైనంత నమా'జు చదివి, ఇమాము ఖుత్బా ఇచ్చినపుడు నిశ్శబ్దంగా కూర్చొని ఉంటే ఆ జుమ'అహ్ నుండి మరో జుమ'అహ్ వరకు జరిగే పాపాలు క్షమించబడతాయి." [368] (బు'ఖారీ)

١٣٨٢ - [ ٢ ] ( صحيح ) (٤٣٦/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ. عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنِ اغْتَسَلَ ثُمَّ أَتَى الْجُمُعَةَ فَصَلَّى مَا قُدِّرَ لَهُ ثُمَّ أَنْصَتَ حَتَّى يَفْرُغَ مِنْ خُطْبَتِهِ ثُمَّ يُصَلِّيْ مَعَهُ غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى وَفَضْلُ ثَلَاثَةِ أَيَّامٍ". رَوَاهُ مُسْلِمٌ .

1382. (2) [1/436-దృఢం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేసి, జుమ'అహ్ నమా'జు చదవ డానికి వచ్చి, సాధ్యమైనన్ని రకాతులు చదివి, నిశ్శబ్దంగా కూర్చొని, ఖతీబ్ ఖుత్బా పూర్తిచేసిన తర్వాత, అతనితో కలసి జుమ'అహ్ నమా'జు చదివితే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు మరియు మరో మూడు రోజుల పాపాలన్నీ క్షమించబడతాయి. అంటే 10 రోజుల పాపాలు క్షమించ బడతాయి. ఎందుకంటే ఒక సత్కార్యానికి 10 సత్కార్యా లంత పుణ్యం లభిస్తుంది." (ముస్లిమ్)

١٣٨٣ - [ ٣ ] ( صحيح ) (٤٣٦/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوْءَ ثُمَّ أَتَى الْجُمُعَةَ فَاسْتَمَعَ وَأَنْصَتَ غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ وَزِيَادَةُ ثَلَاثَةِ أَيَّامٍ وَمَنْ مَّسَّ الْحَصَى فَقَدْ لَغَا". رَوَاهُ مُسْلِمٌ.

1383. (3) [1/436-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చక్కగా వు'దూచేసి జుమ'అహ్ నమా'జు చదవడానికి వచ్చి, శ్రద్ధగా నిశ్శబ్దంగా ఖుత్బా వింటే ఈ జుమ'అహ్ నుండి మరో జుమ'అహ్ ల మధ్య పాపాలన్నీ క్షమించ

---

368) వివరణ-1381: ఇద్దరు వ్యక్తులను వేరుచేయడం అంటే, ఇద్దరు వ్యక్తులమధ్య వెళ్ళి కూర్చోకూడదు. లేదా మెడలపై నుండి గెంతుతూ వెళ్ళరాదు. స్థలం ఎక్కడ దొరికితే అక్కడ కూర్చోవాలి. ఖుత్బా సమయంలో నిశ్శ బ్దంగా ఉండాలి. మాట్లాడరాదు. నమా'జు చదవ రాదు. ఒకవేళ ఖుత్బా ప్రారంభ మయిన తర్వాత ఎవరైనా వస్తే స్వల్పంగా రెండు రకాతులు చదివి కూర్చోవాలి.

బడతాయి. ఇంకా మరో మూడు రోజుల పాపాలు కూడా. ఎవరైనా కంకర రాయితో ఆడితే, అతడు వ్యర్థపని చేసినట్టే.'' [369](ముస్లిమ్)

١٣٨٤ - [ ٤ ] ( متفق عليه ) (٤٣٦/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا كَانَ يَوْمُ الْجُمُعَةِ وَقَفَتِ الْمَلَائِكَةُ عَلَى بَابِ الْمَسْجِدِ يَكْتُبُوْنَ الْأَوَّلَ فَالْأَوَّلَ وَمَثَلُ الْمُهَجِّرِكَمَثَلِ الَّذِيْ يُهْدِيْ بَدَنَةً ثُمَّ كَالَّذِيْ يُهْدِيْ بَقَرَةً ثُمَّ كَبْشًا ثُمَّ دَجَاجَةً ثُمَّ بَيْضَةً فَإِذَا خَرَجَ الْإِمَامُ طَوَوْا صُحُفَهُمْ وَيَسْتَمِعُوْنَ الذِّكْرَ".

1384. (4) [1/436-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''జుమ'అహ్ రోజు దైవదూతలు మస్జిద్ ద్వారం వద్ద నిలబడతారు. నమా'జు చదవడానికి వచ్చే వారి పేర్లు వ్రాస్తారు. అందరికంటే ముందు వచ్చినవారి పేరు మొదటి స్థానంలో వ్రాస్తారు. ఆ తరువాత వచ్చిన వారి పేరు తరువాత వ్రాస్తారు. మొదట వచ్చినవ్యక్తి ఖుర్ బానీ కోసం ఒంటె పంపి నట్లు, తరువాత వచ్చినవాడు ఖుర్బానీ కోసం ఆవు పంపినట్లు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి మేక ఖుర్బానీ ఇచ్చినట్టు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి కోడి పంపినట్టు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి గ్రుడ్డు పంపినట్టు. ఇమామ్ ఖుత్బా ఇవ్వడానికి రాగానే దైవదూతలు తమ ఖాతాలను మూసి వేసి ఖుత్బా వినడానికి సిద్ధమౌతారు.[370] (బు'ఖారీ, ముస్లిమ్)

١٣٨٥ - [ ٥ ] ( متفق عليه ) (٤٣٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قُلْتَ لِصَاحِبِكَ يَوْمَ الْجُمُعَةِ أَنْصِتْ وَالْإِمَامُ يَخْطُبُ فَقَدْ لَغَوْتَ.

1385. (5) [1/437-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''జుమ'అహ్ రోజు ఇమామ్ ఖుత్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా తన స్నేహితునితో మాట్లాడి, అతన్ని 'నీవు

---

369) వివరణ-1383: ఖుత్బా అవుతున్నప్పుడు ఆడటం, మాట్లాడటం అశ్రద్ధను సూచిస్తుంది.దీనికి దూరంగా ఉండాలి.

370) వివరణ-1384: ఖుత్బా ప్రారంభం అయిన తర్వాత వచ్చేవారి పేర్లు దైవదూతల హాజరు పట్టికలో వ్రాయబడవు.

నిశ్శబ్దంగా ఉండు' అని అన్నా, అతడు కూడా అపరాధం చేసినట్టే." [371] (బు'ఖారీ)

١٣٨٦ - [ ٦ ] ( صحيح ) (٤٣٧/١)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُقِيْمَنَّ أَحَدُكُمْ أَخَاهُ يَوْمَ الْجُمُعَةِ. ثُمَّ يُخَالِفُ إِلَى مَقْعَدِهِ فَيَقْعُدُ فِيْهِ وَلَكِنْ يَقُوْلُ: افْسَحُوْا". رَوَاهُ مُسْلِمٌ .

1386. (6) [1/437-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు ఒక ముస్లిమ్‌ను అతని స్థానం నుండి లేపి, అతని స్థానంలో కూర్చోకూడదు. అయితే అతన్ని 'కొద్దిగా జరగండి' అని చెప్పవచ్చు." [372] (ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٣٨٧ - [ ٧ ] ( صحيح ) (٤٣٧/١)

عَنْ أَبِيْ سَعِيْدٍ وَأَبِيْ هُرَيْرَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه و سلم: "مَنِ اغْتَسَلَ يَوْمَ الْجُمُعَةِ وَلَبِسَ مِنْ أَحْسَنِ ثِيَابِهِ وَمَسَّ مِنْ طِيْبٍ إِنْ كَانَ عِنْدَهُ ثُمَّ أَتَى الْجُمُعَةَ. فَلَمْ يَتَخَطَّ أَعْنَاقَ النَّاسِ. ثُمَّ صَلَّى مَا كَتَبَ اللهُ لَهُ. ثُمَّ أَنْصَتَ إِذَا خَرَجَ إِمَامُ حَتَّى يَفْرُغَ مِنْ صَلَاتِهِ كَانَتْ كَفَّارَةً لِّمَا بَيْنَهَا وَبَيْنَ جُمُعَتِهِ الَّتِيْ قَبْلَهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1387. (7) [1/437-దృఢం]

అబూ స'యీద్ (ర) మరియు అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేసి, పరిశుభ్రమైన బట్టలుధరించి, వీలైతే సువాసన పులుము కొని జుమ'హ్ నమా'జు కోసం వచ్చి, ప్రజల మెడలపై నుండి గెంత కుండా, సాధ్యమైనన్ని సున్నతులు చదివి, ఇమామ్ వచ్చి నప్పటి నుండి నమా'జు పూర్తయ్యే వరకు నిశ్శబ్దంగా ఉంటే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు

---

371) వివరణ-1385: మంచి గురించి ఆదేశించినా, చెడును నివారించినా పుణ్యం అధికమే. కాని ఇమామ్ ఖుత్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా మాట్లాడితే వారిని నిశ్శబ్దంగా ఉండు అని వారిస్తే పుణ్యం లభించదు, మాట్లాడిన వాడు వ్యర్థపని చేసినట్టు, వారించినవాడు కూడా వ్యర్థపనిలో పాల్గొన్నట్టే.

372) వివరణ-1386: అంటే ముందుగా వచ్చి కూర్చున్న వారిని, తరువాత వచ్చిన వారు వారిని లేపి తాము కూర్చో కూడదు. మాట్లాడకుండా జరిగి, వచ్చిన వారికి చోటు కల్పిస్తే అది వారికి లాభదాయకం.

చేసిన పాపాలన్నీ క్షమించబడతాయి." (అబూ దావూద్)

١٣٨٨ - [ ٨ ] ( صحيح ) (٤٣٧/١)

وَعَنْ أَوْسِ بْنِ أَوْسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ غَسَّلَ يَوْمَ الْجُمُعَةِ وَاغْتَسَلَ وَبَكَّرَ وَابْتَكَرَوَمَشَى وَلَمْ يَرْكَبْ وَدَنَا مِنَ الْإِمَامِ وَاسْتَمَعَ وَلَمْ يَلْغُ كَانَ لَهُ بِكُلِّ خُطْوَةٍ عَمَلُ سَنَةٍ: أَجْرُ صِيَامِهَا وَقِيَامِهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1388. (8) [1/437-దృఢం]

ఔస్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేయించి , తాను కూడా స్నానం చేసి, ఉదయాన్నే ప్రారంభ సమయంలో మస్జిద్ కు వాహనంపై రాకుండా నడచి వచ్చి, ఇమామ్‌కు దగ్గరగా కూర్చొని శ్రద్ధగా ఖుత్బా విని ఎటువంటి చెడుపని చేయకుండా ఉంటే, అతని ప్రతి అడుగుకు బదులు సంవత్సరమంతా ఉపవాసాలు మరియు రాత్రంతా ఆరాధనలు చేసినంత పుణ్యం లభిస్తుంది." (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజహ్)

١٣٨٩ - [ ٩ ] ( صحيح ) (٤٣٨/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ سَلَامٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا عَلَى أَحَدِكُمْ إِنْ وَّجَدَ أَنْ يَتَّخِذَ ثَوْبَيْنِ لِيَوْمِ الْجُمُعَةِ سِوَى ثَوْبَيْ مِهْنَتِهِ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1389. (9) [1/438-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ ఎవరైనా జుమ'అహ్ నమా'జు కోసం సామాన్యదుస్తులుకాక, ప్రత్యేక దుస్తులు ఏర్పాటుచేసు కుంటే అభ్యంతరం ఏమీలేదు." [373] (ఇబ్నె మాజహ్).

١٣٩٠ - [ ١٠ ] ( ضعيف ) (٤٣٨/١)

وَرَوَاهُ مَالِكٌ عَنْ يَحْيَى بْنِ سَعِيْدٍ .

1390. (10) [1/438-బలహీనం]

పైవిధంగా య'హ్యా బిన్ స'యీద్ ఉల్లేఖనం (మాలిక్)

---

373) వివరణ-1389 &1390: ఉద్యోగానికి, వ్యాపారానికి ఇంకా ఇతర కార్యకలాపాలకు ఉపయోగించే దుస్తులు పరి శుభ్రంగా ఉండకపోవచ్చు. పరిశుభ్ర పరచుకునే తీరిక కూడా దొరకక పోవచ్చు. అందువల్ల జుమ'అహ్ నమా'జ్‌కు ప్రత్యేక దుస్తులు కుట్టించుకోవచ్చును. వాటినే ధరించి వెళ్ళ వచ్చును.

١٣٩١ - [ ١١ ] ( صحيح ) (٤٣٨/١)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "احْضُرُوا الذِّكْر وادْنُوْا مِنَ الْإِمَامِ. فَإِنَّ الرَّجُلَ لَا يَزَالُ يَتَبَاعَدُ حَتَّى يُؤَخَّر فِيْ الْجَنَّةِ وَإِنْ دَخلَهَا". رَواهُ أَبُوْ دَاوُدَ .

1391. (11) [1/438-దృఢం]

సమురహ్ బిన్ జున్దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు జుమ'అహ్ రోజు అల్లాహ్ స్మరణకు ఖుత్బా వినడానికి వెళ్ళండి, ఇమామ్‌కు దగ్గరగా ఉండండి. ఎందు కంటే, ఎంత దూరం ఉంటే, అంత ఆలస్యంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు." (అబూ దావూద్)

١٣٩٢ - [ ١٢ ] ( ضعيف ) (٤٣٨/١)

وَعَنْ سَهْلِ بْنِ مَعَاذِ بْنِ أَنَسٍ الْجُهَنِيِّ عَنْ أَبِيْهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَخَطَّى رِقَابَ النَّاسِ يَوْمَ الْجُمُعَةِ اتَّخَذَ جَسْرًا إِلَى جَهَنَّمَ". رَواهُ التِّرْمِذِيُّ وَقَالَ:هَذَا حَدِيْثٌ غَرِيْبٌ

1392. (12) [1/438-బలహీనం]

సహల్ బిన్ ము'ఆజ్' బిన్ అనస్ జు'హని (ర) తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు ప్రజల మెడలపై నుండి గెంతుతూ వచ్చే వ్యక్తి కోసం నరకంలో ఒక వంతెన తయారు చేయబడు తుంది." [374] (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

١٣٩٣ - [ ١٣ ] ( حسن ) (٤٣٩/١)

وعَنْ مُعَاذِ بْنِ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نَهَى عَنِ الْحبْوَةِ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامِ يَخْطُبُ. رَواهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1393. (13) [1/439-ప్రామాణికం]

ము'ఆజ్' బిన్ అనస్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు ఇమాము ఖు'త్బా ఇస్తున్నప్పుడు మోకాళ్ళను నిలబెట్టి చేతులతో చుట్టుకొని కూర్చోవ టాన్ని వారించారు.[375] (తిర్మిజి', అబూ దావూద్)

---

374) వివరణ-1392: జుమ'అహ్ అయినా జుమ'అహ్ కాక పోయినా ప్రజలను మెడలపై నుండి దాటుతూ వెళ్ళడం పాపం. ఎక్కడ చోటుదొరికితే, అక్కడ కూర్చుండి పోవాలి. ఇటువంటి చేష్టలకు పాల్పడితే శిక్షకు గురికావచ్చు.

375) వివరణ-1393: ఈవిధంగా కూర్చోవటంవల్ల నిద్ర ముంచుకొస్తుంది. ఖుత్బా వినడంలో అంతరాయం కలుగుతుంది.

١٣٩٤ - [ ١٤ ] ( صحيح ) (٤٣٩/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا نَعَسَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ فَلْيَتَحَوَّلْ مِنْ مَّجْلِسِهِ ذَلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ .

1394. (14) [1/439-దృఢం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుము'అహ్ రోజు మస్జిద్‌లో నిద్రగాని, కునుకుగాని వస్తే, కూర్చున్నచోటు మార్చుకోవాలి. దానివల్ల నిద్ర రాకుండా ఉంటుంది."

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٣٩٥ - [ ١٥ ] ( متفق عليه ) (٤٣٩/١)

عَنْ نَافِعٍ قَالَ: سَمِعْتُ ابْنَ عُمَرَ يَقُوْلُ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّقِيْمَ الرَّجُلَ الرَّجُلَ مِنْ مَّقْعِدِهِ وَيَجْلِسُ فِيْهِ. قِيْلَ لِنَافِعٍ: فِيْ الْجُمُعَةِ. قَالَ: فِيْ الْجُمُعَةِ وَغَيْرِهَا.

1395. (15) [1/439-ఏకీభవితం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రవక్త (స), ఒకరిని తను కూర్చున్నచోటు నుండి లేపి, తాను కూర్చోరాదు. నన్ను 'ఈ వారింపు జుమ'రోజుకేనా' అని ప్రశ్నించడం జరిగింది. దానికి నేను 'జుమ'అహ్ కు, ఇతర సమయాలకు' అని సమాధానం ఇచ్చాను.[376] (బు'ఖారీ, ముస్లిమ్)

١٣٩٦ - [ ١٦ ] ( حسن ) (٤٣٩/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَحْضُرُ الْجُمُعَةَ ثَلَاثَةُ نَفَرٍ .فَرَجُلٌ حَضَرَهَا بِلَغْوٍ فَذَلِكَ حَظُّهُ مِنْهَا. وَرَجُلٌ حَضَرَهَا بِدُعَاءٍ فَهُوَ رَجُلٌ دَعَا اللهَ إِنْ شَاءَ أَعْطَاهُ وَإِنْ شَاءَ مَنَعَهُ. وَرَجُلٌ حَضَرَهُ بِإِنْصَاتٍ وَّسَكُوْتٍ وَلَمْ يَتَخَطَّ رَقَبَةَ مُسْلِمٍ وَلَمْ يُؤْذِ أَحَدًا فَهِيَ كَفَارَةٌ إِلَى الْجُمُعَةِ الَّتِيْ تَلِيْهَا وَزِيَادَةُ ثَلَاثَةِ أَيامٍ وَذَلِكَ بِأَنَّ اللهَ يَقُوْلُ:(مَنْ جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ عَشَرُ أَمْثَالِهَا..٦: ١٦٠) .رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1396. (16) [1/439-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు మూడు రకాల మను షులు వస్తారు. ఒక రకం వారు వ్యర్థంగా ఆట్లాటకోసం

---

376) వివరణ-1395: ఈ విధంగా చేయడం వల్ల ఒక ముస్లిమ్ సోదరుణ్ణి అవమానించినట్టు అవుతుంది. ఇంకా అతనికి బాధ కూడా కలుగుతుంది.

వస్తారు. వారికి ఇదే దక్కుతుంది. వారికి జుమ'అహ్ పుణ్యం లభించదు. వారు చేసిన చెడుచేష్టల పాపం వారిపైనే పడు తుంది. 2 వ రకంవారు దు'ఆ కోసం వస్తారు. వారు దు'ఆ చేస్తారు. అల్లాహ్‌ను అర్థిస్తారు. అయితే ఇవ్వడం, ఇవ్వక పోవటం అల్లాహ్ ఇష్టం. 3వ రకానికి చెందిన వారు శ్రద్ధగా ఖుత్బా వినడానికి, నమా'జు చదవడానికి వస్తారు. వీరు మెడలపై నుండి గెంత కుండా, ఎవరికీ హాని కలిగించకుండా ఉంటే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు జరిగే పాపాలకు పరిహారం అయిపోతుంది. అంటే ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు జరిగే పాపాలు క్షమించ బడతాయి. ఇంకా మూడు రోజుల పాపాలు అధికంగా క్షమించ బడతాయి. ఇలా ఎందుకు జరుగుతుందంటే అల్లాహ్ " ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో, అతనికి దానికి పదిరెట్లు ప్రతిఫలం ఉంటుంది.." (అల్-అన్ఆమ్, **6:160**) (అబూ దావూద్)

١٣٩٧ - [ ١٧ ] ( ضعيف ) (١/٤٤٠)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَكَلَّمَ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ فَهُوَ كَمَثَلِ الْحِمَارِ يَحْمِلُ أَسْفَارًا. وَالَّذِيْ يَقُوْلُ لَهُ أَنْصِتْ لَيْسَ لَهُ جُمُعَةٌ". رَوَاهُ أَحْمَدُ.

1397. (17) [1/440-బలహీనం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ ఖుత్బా సమయంలో ఇతరులతో మాట్లాడిన వ్యక్తి, చాలా పుస్తకాలు మోస్తున్న గాడిదవంటి వాడు. ఇంకా తన ప్రక్కవాణ్ణి నిశ్శబ్దంగా ఉండు అని చెప్పినవాని జుమ'హ్ స్వీకరించబడదు." [377](అ'హ్మద్)

١٣٩٨ - [ ١٨ ] ( صحيح ) (١/٤٤٠)

وَعَنْ عُبَيْدِ بْنِ السَّبَّاقِ مُرْسَلًا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ جُمُعَةٍ مِّنَ الْجُمَعِ: " يَا مَعْشَرَ الْمُسْلِمِيْنَ إِنَّ هٰذَا يَوْمٌ جَعَلَهُ اللهُ عِيْدًا فَاغْتَسِلُوْا وَمَنْ كَانَ عِنْدَهُ طِيْبٌ فَلَا يَضُرُّهُ أَنْ يَّمَسَّ مِنْهُ وَعَلَيْكُمْ بَالسِّوَاكِ". رَوَاهُ مَالِكٌ وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنْهُ .

1398. (18) [1/440-దృఢం]

'ఉబైద్ బిన్ సబ్బాఖ్ (ర) కథనం: ప్రవక్త (స) జుము'అహ్ లో ఇలాఆదేశించారు:"ఓముస్లిములారా!అల్లాహ్

377) వివరణ-1397: అంటే 'ఖు'త్బా సమయంలో మాట్లాడటం మంచిది కాదు. దానివల్ల వారికి పుణ్యం లభించదు.

జుమ'అహ్ రోజును పండుగ దినంగా నిర్ణయించాడు. కనుక జుమ'అహ్ రోజు స్నానం చేయండి, సాధ్యం అయితే సువాసన పులుముకోండి. తప్పకుండా మిస్వాక్ చేసుకోండి." (మాలిక్, ఇబ్నె మాజహ్).

١٣٩٩ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٤٤٠/١)

وَهُوَ عَنِ ابْنِ عَبَّاسٍ مُتَّصِلًا .

1399. (19) [1/440-అపరిశోధితం]

పై 'హదీసు' ఇబ్నె 'అబ్బాస్ ద్వారా కూడా ఉల్లేఖించబడింది.

١٤٠٠ - [ ٢٠ ] ( حسن ) (٤٤٠/١)

وَعَنِ الْبَرَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "حَقًّا عَلَى الْمُسْلِمِيْنَ أَنْ يَّغْتَسِلُوْا يَوْمَ الْجُمُعَةِ وَلَيَمَسَّ أَحَدُهُمْ مِنْ طِيْبِ أَهْلِهِ فَإِنْ لَمْ يَجِدْ فَالْمَاءُ لَهُ طِيْبٌ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ.

1400. (20) [1/440-ప్రామాణికం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముస్లిములు జుమ'అహ్ రోజు స్నానం చేయడం తప్పని సరి, ఇంట్లో పరిమళం ఉంటే పులుముకోవాలి. ఒకవేళ సువాసన ద్రవ్యాలు లేకపోతే, నీళ్ళే పరిమళంగా ఉంటుంది. అంటే స్నానం చేసి పరిశుభ్రంగా ఉండటం సువాసనకు బదులుగా పనికి వస్తుంది." (తిర్మిజి' / ప్రామాణికం)

=====

## ٤٥ - بَابُ الْخُطْبَةِ وَالصَّلَاةِ الْجُمُعَةِ

## 45. జుమా'అహ్ ఉపన్యాసం ('ఖు'త్బ), జుమా'అహ్ నమా'జు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

١٤٠١ - [ ١ ] ( صحيح ) (٤٤١/١)

عَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ الْجُمُعَةَ حِيْنَ تَمِيْلُ الشَّمْسُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1401. (1) [1/441-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) సూర్యుడు వాలిన తర్వాత జుమ'అహ్ నమా'జు చదివేవారు.[378] (బు'ఖారీ)

---

378) వివరణ-1401: జుము'అహ్ సమయం సూర్యుడు వాలిన తర్వాత ప్రారంభం అవుతుంది. వస్తువుకు

١٤٠٢ - [ ٢ ] ( متفق عليه ) (١/٤٤١)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: مَا كُنَّا نُقِيْلُ وَلَا نَتَغَدَّى إِلَّا بَعْدَ الْجُمُعَةِ

1402. (2) సహల్ బిన్ స'అద్ (ర) కథనం: మేము జుము’అహ్ నమా'జు చదివిన తర్వాత భోజనం చేసే వాళ్ళం. (బు'ఖారీ)

١٤٠٣ - [ ٣ ] ( صحيح ) (١/٤٤١)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اشْتَدَّ الْبَرْدُ بَكَّرَ بِالصَّلَاةِ وَإِذَا اشْتَدَّ الْحَرُّأَبْرَدَ بِالصَّلَاةِ.يَعْنِيْ الْجُمُعَةِ. رَوَاهُ الْبُخَارِيُّ .

1403. (3) [1/441-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) తీవ్ర చలికాలంలో జుమ'అహ్ నమా'జును త్వరగా, తీవ్ర ఎండా కాలంలో ఆలస్యంచేసి చదివేవారు. (బు'ఖారీ)

١٤٠٤ - [ ٤ ] ( صحيح ) (١/٤٤١)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدَ قَالَ: كَانَ النِّدَاءُ يَوْمَ الْجُمُعَةِ أَوَّلُهُ إِذَا جَلَسَ الْإِمَامُ عَلَى الْمِنْبَرِ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَبِيْ بَكْرٍ وَعُمَرَ فَلَمَّا كَانَ عُثْمَانُ وَكَثُرَ النَّاسُ زَادَ النِّدَاءَ الثَّانِيْ عَلَى الزَّوْرَاءِ. رَوَاهُ الْبُخَارِيُّ .

1404. (4) [1/441-దృఢం]

సాయిబ్ బిన్ య'జీద్ (ర) కథనం: జుమ'అహ్ రోజు మొదటి అజా'న్ ఇమాము 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపై కూర్చున్న తర్వాత అయ్యేది. ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లో ఇలాగే కొనసాగింది. అయితే 'ఉస్మాన్ (ర) 'ఖలీఫహ్ అయిన తర్వాత ప్రజల సంఖ్య కూడా పెరిగింది. 'ఉస్మాన్ (ర) 'జురాఅ' ప్రాంతంలో మూడవ అజా'న్‌ను అధికం చేశారు. [379] (బు'ఖారీ)

---

సమాన మైన నీడ వరకు ఉంటుంది. "జుహ్‌ర్‌ను శీతాకాలంలో త్వరగా చదవాలి. వేసవిలో ఆలస్యం చేసి చదవాలి. ఒకవేళ జుమ'అహ్ దొరక్కపోతే దానికి బదులు "జుహ్‌ర్ నమా'జు చదువుకోవాలి. జుమ'అహ్ నమా'జుకు ముందు 'ఖు'త్బా ఇవ్వడం తప్పనిసరి. 'ఖు'త్బా లేకుండా జుమ'అహ్ సరికాదు. ప్రవక్త (స) జుమ 'అహ్ నమా'జుకు ముందు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు.

379) వివరణ-1404: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లో ఒకే అజా'న్

١٤٠٥ - [ ٥ ] ( صحيح ) (٤٤١/١)

وعَنْ جابر بن سمرة قَالَ: كانت للنبي صلى الله عليه وسلم خطبتان يجلس بينهما يقرأ القرآن ويذكر الناس فكانت صلاته قصدا وخطبته قصدا. رواه مسلم.

1405. (5) [1/441-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స), జుమ'అహ్ రోజు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చునే వారు. ఈ 'ఖు'త్బాల్లో ఖుర్ఆన్ పఠనం, హితబోధ చేసేవారు. ప్రవక్త (స) 'ఖు'త్బా, నమా'జు మధ్యస్థంగా ఉండేవి. (ముస్లిమ్)

-----

జుమ'అహ్ ఉపన్యాసం ('ఖు'త్బహ్)

ఖుత్బహ్ ఖితాబ్ నుండి వచ్చింది, దాని అర్థం ఎదుటి వానితో మాట్లాడటం, వివరించటం. ముఫ్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా ఉంది.

అల్ ఖత్బు, వల్ ముఖాతబతు, వత్తఖాతుబు, వల్ మురాజఅతు అంటే పరస్పరం మాట్లాడుకోవడం, చర్చించు కోవడం, ప్రశ్నోత్తరాలు ఇచ్చుకోవడం అని

---

ఉండేదని తెలిసింది. ఈ అజా'న్ ఇమామ్ మెంబర్‌పై కూర్చున్న తరువాత ఇవ్వబడేది. ఈ అజా'న్ గురించే ఖుర్ఆన్‌లో ఇలా ఆదేశించడం జరిగింది: "ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకో గలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!" (అల్ జుము'అహ్, **62:9**)

ఇమామ్ మెంబరుపై కూర్చున్న తరువాత ఇవ్వబడే మొదటి అజా'న్. తక్‌బీర్ రెండవ అజా'న్. 'ఉస్మాన్ (ర) అధికం చేసింది (మూడవ) అజా'న్. ఇది తప్పనిసరి కాదు. మొదటి అజా'న్ తప్పనిసరి. ఈ మూడవది, అంటే 'ఖు'త్బహ్ కంటే ముందు ఇచ్చేది. ఇది అవగానే ప్రాపంచిక వ్యవహారాలను వదలి జుమ'అహ్ నమా'జుకు త్వరగా వెళ్ళాలి.

'జూరాఅ' అనేది ఒక ప్రదేశం పేరు. మస్జిద్‌కు కొంత దూరంలో ఉండేది. దీని ద్వారా మొదటి అజా'న్ మస్జిద్ వెలుపల ఇవ్వాలి. ప్రజలందరూ వినడానికి వీలుగా ఉంటుంది.

అర్థం. ఇంకా దీనికి హితబోధ చేయడం, బోధించడం అని కూడా అర్థాలు ఉన్నాయి. అదేవిధంగా అమ్మాయి ఇంటికి పెళ్ళిసందేశం పంపటం అనికూడా అర్థం వస్తుంది.

మజమఉల్ బిహా'ర్ 353వ పేజీలో ఖుత్బతు బిజ్జమ్ ఫహువ ఖాతిబున్ వ ఖతీబున్, 'ఖు'త్బహ్ అంటే ఉపన్యాసం, ప్రసంగం, వినిపించడం, మాట్లాడటం, వివరించటం, సాధార ణంగా అమినల్ మఆషిరి వల్ ముఖాతబి, అంటే నువ్వు ఉపన్యాసకుడివా, ప్రజల్లో ప్రసంగం చేసేవాడివా అని అంటారు.

'హదీసు'లో ఇలా ఉంది, ఫమాకాన మిన్ ఖుత్బతిహిమా మిన్ ఖుత్బతిన్ ఇల్లా నఫఅ. అంటే అబూ బకర్ (ర) మరియు 'ఉమర్ (ర) ప్రవక్త(స) మరణానంతరం ఇచ్చిన ఖుత్బా వల్ల లాభమే లాభం కలిగింది. ఒక 'హదీసు'లో ప్రవక్త (స) ప్రవచనం, ప్రజలందరి తరపున నేను ఉపన్యాసకుడిగా ఉంటాను, అప్పుడు ప్రజలందరూ నిశ్శబ్దంగా ఉంటారు. మరో 'హదీసు'లో ప్రవక్త(స) మెంబరుపై నిలబడి ప్రసం గించారు. అదేవిధంగా ప్రవక్త (స) ష'అబాన్ చివరి రోజు ప్రసంగించారు. అదేవిధంగా ఆయన ప్రవక్తలందరి ఉపన్యాసకులు. అదేవిధంగా అన్సారుల తరపున వారి నాయకుడు, బోధకుడు నిలబడ్డాడు మొదలైనవి.

ముంజిద్ లో ఇలా ఉంది, "ఖుత్బా అంటే హితబోధ చేయడం, హితోపదేశం చేయటం, మెంబరుపై నిలబడి ప్రజలను ఉద్దేశించి ఖుత్బా ఇవ్వటం. ఏదైతేనేం ఖుత్బా అంటే బోధించటం, అంటే పితబోధ చేయటం, వాటిద్వారా వినే వారి హృదయాలను సున్నితం చేయటం, ఇమామ్ రాగిబ్ బిన్ హుసైన్ ముఫ్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా పేర్కొన్నారు, మంచి మాటలు తెలియపరచటం, మంచిని ఆదేశించటం, చెడును నిర్మూలించటం, ప్రజలకు అల్లాహ్(త) ఆదేశాలను, ప్రవక్త (స) ఉపదేశాలను వినిపించటం. అల్లాహ్ ఆదేశం: "ఆయన ఈ విధంగా మీకు హితబోధ చేస్తున్నాడు, బహుషా మీరు హితబోధ గ్రహిస్తారని." (అన్ నహ్ల్, **16:90**) అంటే దైవభీతికి సంబంధించిన విషయాలు బోధించటం. అల్లాహ్ ఆదేశం: "మీ ప్రభువు తరఫు నుండి, మీ వద్దకు హితబోధ వచ్చింది." (యూనుస్, **10:57**) హితబోధ వినేవారి భాషలో చేస్తేనే

ఫలితం ఉంటుంది. పరాయి భాషలో ఇస్తే వినేవారికి ఎటువంటి లాభమూ కలుగదు. ఖుత్బా అసలు ఉద్దేశ్యం ఫలించదు. ఇంగ్లీషు తెలియని వారి ముందు ఇంగ్లీషులో మాట్లాడితే, అరబీ రానివారి ముందు అరబీలో మాట్లాడటం, అంధుడిని నుయ్యినుండి కాపాడటానికి ఇయ్యాక వల్ బీర్ అనటంవల్ల ఏం లాభం? అతనికి అర్థంకాక నూతిలోపడి చనిపోతాడు. ఇయ్యాక వల్ బీర్ అనేవాడికి పుణ్యానికి బదులు పాపం చుట్టుకుంటుంది. అతని భాషలో అతనికి చెప్పిఉంటే అతనికి పుణ్యం లభించేది.

అదేవిధంగా ఇమామ్ మెంబరుపై నిలబడి అరబ్బీలో 'ఖు'త్బా ఇస్తే అరబ్బీ తెలియని వారికి ఎటువంటి లాభమూ చేకూరదు. ఖాళీ చేతులతో వచ్చినట్టు వెళతారు. 'ఖు'త్బా అంటే హితోపదేశం, ఉపదేశం, ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడాలి. ప్రజల సమస్యలను అర్థంచేసుకొని అప్రమత్తం అవుతారు. అందువల్లే ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ 'ఖు'త్బాలో అత్యవసర విషయాలు బోధించేవారు.

'స'హీ'హ్ ముస్లిమ్ లో ఇలా ఉంది, "ప్రవక్త (స) 'ఖు'త్బాలో అల్లాహ్(త) అనుగ్రహాలను వివరించేవారు. ప్రజలకు ఖుర్ఆన్ను వివరంగా బోధించేవారు. అందు వల్లే అల్లాహ్(త) ప్రతి జాతిలో, వారి భాషలోనే ప్రవక్త లను పంపాడు. వారు స్పష్టంగా అర్థం చేసుకోవాలని.

అల్లాహ్ ఆదేశం: "మేము ప్రతి ప్రవక్తను అతని జాతివారి భాషతోనే పంపాము. అతను వారికి (మా ఆదేశాలను) స్పష్టంగా బోధించటానికి." (ఇబ్రాహీం, **14:04**)

ఖాజీ బై'దావీ ఈ వాక్యపు వ్యాఖ్యానంలో ఇలా పేర్కొన్నారు: 'అంటే ప్రజలు ప్రవక్తల ఉపదేశాలను అర్థం చేసుకొని, ఇతరులకు వాటిని గురించి తెలియజేయడానికి 'ఖు'త్బహ్ చాలా అవసరం. ఒకవేళ వారి భాషలో చెప్పక పోతే ఏం లాభం?

ఫిఖహ్ హనఫీ పుస్తకం మబ్సూత్ లో ఇలా ఉంది, వల్ ఖుత్బతు కుల్లుహా వ అజున్ వ అమ్రున్ బి మఅరూఫిన్, ఖుత్బా అంటే బోధించటం, హితబోధ చేయటం,మంచిని ఆదేశించటం,చెడును వారించటం.

దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది,'ఖు'త్బాహ్ ప్రజలకు శిక్షణ ఇవ్వటానికి నిర్దేశించబడింది. చెప్పేవారు

వినేవారి భాషలో చెబితేనే వారికి అర్థమవుతుంది. సమయం, సందర్భం చూసి ఉపదేశించాలి. హితబోధ చేయాలి. దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది, ఇమామ్ మరియు ఖతీబ్ రమ'దాన్ చివరి జుమ'అహ్ 'ఖు'త్బాలో సదఖహ్ ఫిత్ర్ గురించి వివరించాలి. ఇది చాలా అవసరం. ఖుత్బా అసలు ఉద్దేశం బోధించటం, విద్య నేర్పించటం. దీన్ని బట్టి, 'ఖు'త్బాయె జుమ'అహ్, 'ఈదైన్ సందర్భాల్లో ప్రతి భాషలో చేయవచ్చు. ప్రజలు ఏభాషలో మాట్లాడితే, ఆభాషలో 'ఖు'త్బహ్ ఇవ్వాలి.

ప్రఖ్యాత 'హదీసు' వేత్తలు షమ్సుల్ 'హఖ్ అబూ దావూద్ వివరణలో ఇలా పేర్కొన్నారు: 'హదీసు'లో ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో ప్రజలకు హితబోధ చేసేవారని ఉంది. దీన్నిబట్టి ఉపదేశించటం, హితబోధ చేయటం 'ఖు'త్బహ్ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిసింది. ప్రవక్త (స) 'ఖు'త్బహ్‌లో అనుచరులకు ఇస్లామ్ విధులను, ఆదేశాలను గురించి హితబోధ చేసేవారు. దేన్ని గురించి ఆదేశించాలన్నా, వారించాలన్నా 'ఖు'త్బహ్‌లో తెలిపేవారు. ఉదాహరణకు, ప్రవక్త (స) 'ఖు'త్బహ్ ఇస్తున్నప్పుడు ఒకవ్యక్తి మస్జిద్‌లోకి వచ్చాడు. ప్రవక్త (స) అతన్ని రెండు రకాతులు నమా'జు చదివి కూర్చోమని చెప్పారు. అదేవిధంగా మెడలపైనుండి గెంతరాదని వారించారు. 'ఖ'తీబ్ తన 'ఖు'త్బాలో ఖుర్ఆన్ పఠించి వివరించాలి. మంచిని ఆదేశించాలి. చెడు నుండి వారించాలి. అత్యవసర విషయాలను ప్రజలకు తెలియ జేయాలి.

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రవక్తలను జాతుల వద్దకు వారిభాషలోనే పంపాడు. వారు ఆదేశాలను వివరించి చెప్పాలని." తఫ్సీర్ జామిఉల్ బయాన్ లో ఈ వాక్యాన్ని గురించి వివరిస్తూ ద'అవాదేశాలను స్పష్టంగా వివరించాలని,దానివల్ల ప్రజలు సరిగ్గా అర్థం చేసుకుంటారని, ప్రవక్త(స) మానవులందరివైపు ప్రవక్తగా చేసి పంపబడినా, పంపబడిన జాతిభాషలోనే వివరించడం ఉత్తమం. దానివల్ల వారు దాన్ని అర్థంచేసుకొని ఇతరులకు దాని అనువాదాన్ని తెలియజేస్తారు.

'ఖ'తీబ్ తన 'ఖు'త్బహ్‌లో ఖుర్ఆన్ పఠించి, దాని అర్థాన్ని, అనువాదాన్ని, వివరణను ప్రజలకు

వారిభాషలోనే తెలియజేయాలి. లేకపోతే 'ఖు'త్బా అసలు ఉద్దేశం కోల్పోతుంది.

పై వాక్యాల ద్వారా జుమ'అహ్ మొదలైన ఖుత్బాల్లో వినేవారి భాషలోనే మాట్లాడాలి.నిహాయహ్ లో ఇలా ఉంది, ప్రవక్త (స) 'ఖు'త్బాహ్‌లో హితబోధ చేసేవారు. ఉపదేశించే వారు. ఆదేశించేవారు, వారించేవారు. ఒకవేళ సైన్యం పంప వలసి ఉంటే పేర్లు వ్రాసు కుంటారు. ఏదైనా చెప్పాలను కుంటే చెప్పి పంపుతారు. 'హజ్జతుల్ విదా సందర్భంగా ''ఇక్కడ ఉన్నవారు ఇక్కడ లేని వారికి నా సందేశాన్ని అందజేయండి'' అని ఆదేశించారు.

ఏది ఏమైనా ఖుర్ఆన్, 'హదీసు'లు, ధార్మిక పండి తుల అభిప్రాయాల ప్రకారం జుమ'అహ్ 'ఖు'త్బాహ్ ఏభాషలోనైనా ఇవ్వవచ్చని స్పష్టంగా తెలిసింది.

సోదరులారా! ప్రస్తుత కాలంలో షిర్క్, నాస్తికత్వం, అన్ని వైపులా వ్యాపించి ఉన్నాయి. ప్రజలు అజ్ఞానం వల్ల ఇస్లామ్‌కు దూరమవుతున్నారు. నమా'జ్, రో'జహ్, 'జకాత్, 'హజ్‌లకు వారిలో ఉత్సాహం సన్నగిల్లుతుంది. అతికష్టంగా వీలయితే జుమ'అహ్, 'ఈదైన్‌లో పాల్గొంటున్నారు. కాని అరబ్బీలో 'ఖు'త్బా ఇస్తే ఎలా వెళ్ళారో అలా తిరిగి వస్తారు. 'ఖ'తీబ్ ధర్మాధర్మాలను గురించి, విధులను గురించి, ప్రతిఫలం, శిక్షలగురించి ఏం ఆదేశించారు అనేది వారికి ఏమాత్రం తెలియదు. ఇటువంటి సభల్లో వారి భాషల్లో ఏదైనా హిత బోధచేస్తే తప్పకుండా వారి హృదయాల్లో దైవభీతి జనిస్తుంది. ఖుర్ఆన్, 'హదీసు'ల విషయాలు వారి చెవిలో పడతాయి. వారిపై ప్రభావం చూపుతాయి. జుమ'అహ్‌లో గాని, 'ఈదైన్‌లలో గాని ప్రస్తుత సమస్యలను గురించి చర్చిస్తే, వివరిస్తే, వాటి పరిష్కారం తెలిపితే ప్రజలకు లాభం కలుగుతుంది. ఇదంతా వారి భాషలోనే జరగాలి.

١٤٠٦ - [ ٦ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ عَمَّارَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ طُوْلَ صَلَاةِ الرَّجُلِ وَقِصَرَ خُطْبَتِهِ مَئِنَّةٌ مِنْ فِقْهِهِ فَأَطِيْلُوْا الصَّلَاةَ وَاقْصُرُوْا الْخُطْبَةَ وَإِنَّ مِنَ الْبَيَانِ سِحْرًا". رَوَاهُ مُسْلِمٌ.

1406. (6) [1/442-దృఢం]

'అమ్మార్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "మనిషి నమా'జు దీర్ఘంగా

చదవటం, 'ఖు'త్బాహ్ సంక్షిప్తంగా ఇవ్వడం అతడు వివేకవంతుడని సూచిస్తుంది. కనుక నమా'జు దీర్ఘంగా చదవండి. 'ఖు'త్బాహ్‌ను సంక్షిప్తంగా ఇవ్వండి. కొన్ని ప్రసంగాలు మాంత్రిక ప్రభావం చూపుతాయి." [380] (ముస్లిమ్)

١٤٠٧ - [ ٧ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ جَابِرٍقَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا خَطَبَ احْمَرَّتْ عَيْنَاهُ وَعَلَا صَوْتُهُ وَاشْتَدَّ غَضَبُهُ حَتَّى كَأَنَّهُ مُنْذِرُجَيْشٍ يَقُوْلُ:"صَبَّحَكُمْ وَمَسَّاكُمْ". وَيَقُوْلُ: "بُعِثْتُ أَنَا وَالسَّاعَةُ كَهَاتَيْنِ". وَيَقْرِنُ بَيْنَ أَصْبَعَيْهِ السَّبَابَةِ وَالْوُسْطَى. رَوَاهُ مُسْلِمٌ.

1407. (7) [1/442-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇచ్చినపుడు, ఆయన కళ్ళు ఎర్రబడేవి. గొంతు కూడా బిగ్గరగా అయ్యేది. ఆగ్రహం కూడా అధికం అయ్యేది. శత్రు సైన్యాల నుండి హెచ్చరించినట్టుగా ఉండేది. అంటే ప్రవక్త (స) 'ఉదయం మరియు సాయంత్రం మీపై దాడిచేసి మిమ్మల్ని దోచుకునే శత్రుసైన్యాల నుండి రక్షించుకోండి' అని హెచ్చరించే వారు. ఇంకా నేనూ మరియు పునరుత్థానం ఒకేసారి పంపబడ్డాము అని చెప్పి మధ్యవేలు మరియు చూపుడు వేలు చూపించే వారు. [381] (ముస్లిమ్)

١٤٠٨ - [ ٨ ] ( متفق عليه ) (٤٤٢/١)

وَعَنْ يَعْلَى بْنَ أُمَيَّةَ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقْرَأُ عَلَى الْمِنْبَرِ: (وَنَادَوْا يَا مَالِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ؛٤٣: ٧٧)

1408. (8) [1/442-ఏకీభవితం]

---

380) వివరణ-1406: ఎందుకంటే నమా'జులో అల్లాహ్ సంభాషిస్తాడు.అందువల్ల నమా'జును దీర్ఘంగా చదవాలి. అయితే ఇది ఒంటరిగా చదివినపుడు ఒకవేళ ఇమామ్ అయితే సంక్షిప్తంగా చదివించడం మంచిది. ఇతర 'ఖు'త్బాల కన్నా జుమ'అహ్ 'ఖు'త్బా సంక్షిప్తంగా ఉండాలి. ఒకవేళ 'ఖు'త్బాహ్ సరిగ్గా ఇస్తే, అది ప్రజల హృదయాల్లో మాంత్రిక ప్రభావం చూపుతుంది.

381) వివరణ-1407: అంటే 'ఖు'త్బాలో గాంభీర్యంతో, బిగ్గరగా, ప్రభావపూరితమైన పద్ధతిలో హితబోధ చేసేవారు. ప్రజలు ఏమరుపాటునుండి మేల్కొనాలని. ప్రవక్త (స) తరువాత పునరుత్థానం రాబోతుంది అంటే చూపుడు వ్రేలు, మధ్యవేలు ఉన్నట్టు. అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి.

య'అలా బిన్ 'ఉమయ్య (ర) కథనం: ప్రవక్త (స) మెంబరుపై ఇలా పలుకుతూ ఉండటం విన్నాను, "వ నాదవ్ యా మాలికు లియఖ్'ది అలైనా రబ్బుక," అంటే నరక వాసులు నరకంలో మాలిక్ అనే దైవదూతను పిలుస్తూ - "ఓ నరక పాలకుడా(మాలిక్)! నీ ప్రభువును మమ్మల్ని అంతంటేయమను," అని మొరపెట్టు కుంటారు. [382] (బు'ఖారీ, ముస్లిమ్)

١٤٠٩ - [ ٩ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ أُمِّ هِشَّامٍ بِنْتِ حَارِثَةَ بْنِ النُّعْمَانَ قَالَتْ: مَاأَخَذْتُ (ق. وَالْقُرْآنِ الْمَجِيْدِ-٥٠) إِلَّا عَنْ لِسَانِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَقْرَؤُهَا كُلَّ جُمُعَةٍ عَلَى الْمِنْبَرِ إِذَا خَطَبَ النَّاسَ . رَوَاهُ مُسْلِمٌ .

1409. (9) [1/442-దృఢం]

ఉమ్ము హిషామ్ బిన్తె 'హారిసహ్ (ర) కథనం: "ప్రవక్త (స) నోటి ద్వారా నేను సూరహ్ ఖాఫ్(50)ను కంఠస్తం చేసు కున్నాను. ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ లో ఈ సూరహ్ను పఠించే వారు. ప్రతివారం విని ఈ సూరహ్ను జ్ఞాపకం చేసుకున్నాను." (ముస్లిమ్)

١٤١٠ - [ ١٠ ] ( صحيح ) (٤٤٢/١)

وَعَنْ عَمْرِو بْنِ حُرَيْثٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَطَبَ وَعَلَيْهِ عَمَامَةٌ سَوْدَاءُ قَدْ أَرْخَى طَرَفَيْهَا بَيْنَ كَتِفَيْهِ يَوْمَ الْجُمُعَةِ. رَوَاهُ مُسْلِمٌ .

1410. (10) [1/442-దృఢం]

'అమ్ర్ బిన్ 'హురైస్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇచ్చినపుడు ఆయన తలపై నల్లని అమామ ఉండేది. దాని రెండు చివరలు రెండు భుజాల మధ్య వ్రేలాడుతూ ఉండేవి. [383] (ముస్లిమ్)

---

382) వివరణ-1408: 'ఖు'త్బాహ్లో శుభవార్తలు, హెచ్చరికలు, ఉపదేశాలు ఉండాలి. ప్రవక్త (స) ఇందులో ఖుర్ఆన్ ఆయతులు చదివి ప్రజలకు వివరించేవారు. నరక సన్నివేశాలను పేర్కొని ప్రజలను హెచ్చరించే వారు. నరక వాసులు నరకబాధ భరించ లేక మమ్మల్ని చంపివేయండని నరకదూతల ముందు విలవిల లాడు తాడు. దానికి నరక అధికారి, "ఇన్నకుమ్ మాకిసూన్" - 'మీరు శాశ్వతంగా ఇక్కడే ఉంటారు' అని అంటాడు.

383) వివరణ-1410: నమా'జు మరియు 'ఖు'త్బా సమ యంలో మంచి దుస్తులు ధరించటం అభిలషణీయం.

١٤١١ - [ ١١ ] ( صحيح ) (١/٤٤٢)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ يَخْطُبُ: "إِذَا جَاءَ أَحُدُكُمْ يَوْمَ الْجُمُعَةِ وَالإِمَام يَخْطُبُ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ وَلْيَتَجَوَّزْ فِيْهِمَا". رَوَاهُ مُسْلِمٌ .

1411. (11) [1/442-దృఢం]

**జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో, "మీలో ఎవరైనా జుమ'అహ్ రోజు ఇమాము 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు వస్తే, తేలిగ్గా రెండు రకా'తులు చదివి కూర్చోవాలి."** [384] (ముస్లిమ్)

---

అల్లాహ్ **ఆదేశం**: "ఖుదూ 'జీనతకుమ్ ఇన్‌ద కుల్లి మస్ జిదిన్" (అల్ అ'అరాఫ్, **7:31**) – అంటే నమా'జు మరియు ప్రార్థనా సమయాల్లో మంచి దుస్తులు ధరించి, అలంకార వస్తువులను ఉపయోగించటం, చక్కగా తయారవడం అభిలషణీయం. అలంకరణలో పగిడి అమామహ్ కూడా ఉన్నాయి. అమామహ్ ధరించటం ప్రవక్త (స) సాంప్రదాయం. కొన్ని బలహీనమైన 'హదీసు'ల్లో అమా మహ్ ధరించి చదివిన నమా'జు, అమామహ్ ధరించ కుండా చదవబడే 70 నమా'జుల కంటే ఉత్తమమైనదని ఉంది. ప్రవక్త (స) అమామహ్ 7 మూరలది ఉండెనని కొన్ని రివాయతులలో ఉంది.

384) వివరణ-1411: అంటే జుమ'అహ్ 'ఖు'త్బా సమయంలో ఎవరైనా మస్జిద్‌లోకి వచ్చి, అతను సున్నతులు చదవకుండా ఉంటే, 'ఖు'త్బా సమయంలో రెండురకా'తులు చదివుకోవచ్చని అనుమతించబడింది. ఇంకా చదవమని ఆదేశించబడింది కూడా. ఇబ్నె మాజహ్, తిర్మిజి', అబూ దావూద్ లలో, జాబిర్ (ర) కథనం, ఒకసారి సలీక్ 'గత్ఫానీ మస్జిద్‌లోకి వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) 'ఖు'త్బా ఇస్తున్నారు. ప్రవక్త (స) అతన్ని 'నువ్వు, నమా'జు చదివావా' అని అడిగారు. దానికి అతను 'చదవలేదు' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) 'నిలబడి రెండు రకాతులు చదువుకో' అని అన్నారు. అల్లామా సింధీ, 'హనఫీ, ఇబ్నె మాజహ్ ఫుట్ నోట్ లో ఇలా పేర్కొన్నారు, అంటే 'ఖు'త్బా ఇస్తున్న ప్పుడు ఎవరైనా మస్జిద్ లోనికి వస్తే, రెండు రకాతులు చదువు కోవాలని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

ఫత్హుల్ బారీ, మొదటి భాగంలో ఇలా ఉంది, ఇమామ్ అబూ ము'హమ్మద్ కథనం, ముస్లిమ్ ఉల్లేఖించిన జాబిర్ 'హదీసు' ద్వారా 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా వస్తే, రెండు రకాతులు చదువుకోవాలని

١٤١٢ - [ ١٢ ] ( متفق عليه ) (٤٤٣/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: مَنْ أَدْرَكَ رَكْعَةً مِّنَ الصَّلَاةِ مَعَ الْإِمَامِ فَقَدْ أَدْرَكَ الصَّلَاةَ".

1412. (12) [1/443-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాముతో కలసి ఒక్క రకా'తు లభిస్తే మొత్తం నమా'జు లభించి నట్లే." [385] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

١٤١٣ - [ ١٣ ] ( ضعيف ) (٤٤٣/١)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ خُطْبَتَيْنِ كَانَ يَجْلِسُ إِذَا صَعِدَ الْمِنْبَرَ حَتَّى يَفْرُغُ أُرَاهُ الْمُؤَذِّنُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ ثُمَّ يَجْلِسُ وَلَا يَتَكَلَّمُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1413. (13) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు. మొదటిది ప్రవక్త (స) మెంబరుపై ఎక్కి కూర్చున్న తర్వాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇచ్చిన తర్వాత ప్రవక్త (స) నిలబడి 'ఖు'త్బా ఇచ్చి కూర్చొని ఏమీ మాట్లాడకుండా మళ్ళీ నిలబడిరెండవ'ఖు'త్బా ఇచ్చేవారు.[386](అబూ దావూద్)

---

తెలిసింది. ఇందులో విషయం స్పష్టంగా ఉంది. ఎటువంటి అనుమానాలకు, అపార్థాలకు తావులేదు. నవవీ కూడా ఇలాగే అన్నారు, ఇంకా ఈ 'హదీసు' ఏ పండితుడికైనా లభించి, దాన్ని ప్రామాణికమైనదిగా భావిస్తే, అతడు దానికి వ్యతిరేకంగా ఆచరించలేడు. ఇంకా దీనికి వ్యతి రేకంగా ఉన్న 'హదీసు' ప్రామాణిక మైనదికాదు. 'హదీసు' స్పష్టంగా ఉంటే ఖియాస్ చేయడం ధర్మంకాదు. జాబిర్ 'హదీసు' ప్రత్యేకత గలది. అధిక వివరాలకోసం ముతవ్వలాత్ చూడండి.

385) వివరణ-1412: అంటే ఇమామ్ వెంట ఒక్క రక'అత్ లభిస్తే, అతనికి సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది. అయితే ఇమాము సలామ్ పలికిన తర్వాత మిగిలిన నమా'జును పూర్తిచేసుకోవాలి. ఇది నమా'జులన్నిటికీ వర్తిస్తుంది.

386) వివరణ-1413: జుమ'అహ్ రోజు ఇమాము జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపైకి వచ్చి కూర్చోవాలి. ఆ తరువాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇవ్వాలి.

١٤١٤ - [ ١٤ ] ( ضعيف ) (٤٤٣/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اسْتَوَى عَلَى الْمِنْبَرِاسْتَقْبَلْنَاهُ بِوُجُوْهِنَا. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَاحَدِيْثُ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ مُحَمَّدِ بْنِ الْفَضْلِ وَهُوَ ضَعِيْفُ ذَاهِبُ الْحَدِيْثِ .

1414. (14) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం : ప్రవక్త (స) మెంబరుపై కూర్చున్న తరువాత మేము ఆయనకు అభి ముఖంగా ఆయన ముందు కూర్చునే వాళ్ళం. (తిర్మిజి' / ''ఈ 'హదీసు' మాకు ము'హమ్మద్ బిన్ ఫ'ద్ల్ ద్వారా చేరింది, అతను బలహీన ఉల్లేఖన కర్త,'' అని పేర్కొన్నారు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

١٤١٥ - [ ١٥ ] ( صحيح ) (٤٤٤/١)

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ قَائِمًا ثُمَّ يَجْلِسُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ قَائِمًا فَمَنْ نَبَّأَكَ أَنَّهُ كَانَ يَخْطُبُ جَالِسًا فَقَدْ كَذَبَ فَقَدْ وَاللهِ صَلَّيْتُ مَعَهُ أَكْثَرَ مِنْ أَلْفَيْ صَلَاةٍ. رَوَاهُ مُسْلِمٌ .

1415. (15) [1/444-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) నిలబడి జుమ'అ 'ఖు'త్బా ఇచ్చేవారు. ఆ తరువాత కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బా ఇచ్చే వారు. మీలోఎవరైనా ప్రవక్త (స) కూర్చొని 'ఖు'త్బా ఇచ్చే వారని అంటే అతడు అసత్యం పలికాడు. రెండువేల నమా'జుల కంటే అధికంగా నేను ప్రవక్త (స) తో కలసి చదివాను.[387] (ముస్లిమ్)

---

అజా'న్ పూర్తయిన తర్వాత ఇమాము నిలబడి 'ఖు'త్బా ఇవ్వాలి. కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బా ఇవ్వాలి. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చున్నప్పుడు మాట్లాడేవారు కాదు. ఏ దు'ఆనూ చదివేవారు కాదు. అయితే ఇది దు'ఆ స్వీకరించబడే శుభసమయం కావచ్చు. ఆ సమయంలో దు'ఆ చేయవచ్చు. ఇందులో ఎటువంటి అభ్యంతరం లేదు.

387) వివరణ-1415: జాబిర్ బిన్ సమురహ్ ప్రవక్త (స) అను చరుల్లో ఒకరు. చాలాకాలం వరకు ప్రవక్త (స) వద్ద ఉన్నారు. జుమ'అహ్ మరియు ఇతర నమాజులు 2000 కంటే అధికంగా ప్రవక్త (స)తో కలసి చదివారు. అందువల్ల అతను ప్రవక్త (స) నిలబడి 'ఖు'త్బా ఇచ్చేవారని పేర్కొన్నారు. ఇది వాస్తవం.

١٤١٦ - [ ١٦ ] ( صحيح ) (٤٤٤/١)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ: أَنَّهُ دَخَلَ الْمَسْجِدَ وَعَبْدُ الرَّحْمَنِ بْنُ أُمِّ الْحَكَمِ يَخْطُبُ قَاعِدًا فَقَالَ: انْظُرُوْا إِلَى هَذَا الْخَبِيْثِ يَخْطُبُ قَاعِدًا وَقَدْ قَالَ اللهُ تَعَالى: (وَإِذَا رَأَوْا تِجَارَةً أَوْ لَهْوًا انْفَضُّوْا إِلَيْهَا وَتَرَكُوْكَ قَائِمًا-٦٢: ١١). رَوَاهُ مُسْلِمٌ.

1416. (16) [1/444-దృఢం]

క'అబ్ బిన్ 'ఉజ్రహ్ (ర) కథనం: అతను మస్జిద్‌లో ప్రవేశించారు. అప్పుడు 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ ఉమ్ముల్ 'హకమ్ 'ఖు'త్బా కూర్చొని ఇస్తున్నారు. అది చూసి అతను ఈ నీచుడ్ని చూడండి, కూర్చొని 'ఖు'త్బా ఇస్తున్నాడు. కాని అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది: " మరియు (ఓ ము'హమ్మద్!) వారు వ్యాపారాన్నిగానీ లేదా వినోద క్రీడను గానీ చూసి నప్పుడు, నిన్ను నిలబడివున్న స్థితిలోనే వదలిపెట్టి, దాని చుట్టు గుమి గూడుతారు."[388] (అల్ జుమ'అహ్, **62:11**) (ముస్లిమ్)

١٤١٧ - [ ١٧ ] (صحيح ) (٤٤٤/١)

وَعَنْ عَمَارَةَ بْنِ رُوَيْبَةَ: أَنَّهُ رَأَى بِشْرَ بْنَ مَرْوَانَ عَلَى الْمِنْبَرِ رَافِعًا يَدَيْهِ فَقَالَ: قَبَّحَ اللهُ هَاتَيْنَ الْيَدَيْنِ لَقَدْ رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مَا يَزِيْدُ عَلَى أَنْ يَقُوْلَ بِيَدِهِ هَكَذَا وَأَشَارَ بِأَصْبَعِهِ الْمُسَبِّحَةِ. رَوَاهُ مُسْلِمٌ .

---

388) వివరణ-1416: మదీనహ్ నగరం కరవు కాటకా లకు గురయింది. ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు సిరియా నుండి ఆహార ధాన్యాల వ్యాపారుల బిడారాలు వచ్చాయి. మదీనహ్ నగర వీధుల్లో ఆహార ధాన్యాలు వచ్చాయని కోలాహలం మొదలయ్యింది. ఆకలితో అల్లాడుతున్న ప్రజలు 'ఖు'త్బా వదలి ఆహార ధాన్యాలు తీసుకోవడానికి వెళ్ళిపోయారు. కొంత మంది మాత్రమే కూర్చొని ఉన్నారు. అప్పుడు అల్లాహ్(త) వారిని ఖండిస్తూ ఈఆయతును అవతరింపజేశాడు. ఈ ఆయతులో అలా వదలి వెళ్ళకుండా ఉండవలసిందని బడింది. ఈ ఆయతులో ప్రవక్త (స) నిలబడి ఖుత్బా ఇస్తున్నట్టు సూచించబడింది. అంటే 'ఖు'త్బా నిలబడి ఇవ్వాలి. ఇమాము నిలబడి ఇవ్వనంతగా అనారోగ్యంగా ఉండి, 'ఖు'త్బా ఇచ్చే మరో వ్యక్తి లేనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో కూర్చొని 'ఖు'త్బాఇవ్వ వచ్చును – కూర్చొని నమా'జు చదివినట్టు.

1417. (17) [1/444-దృఢం]

'అమారహ్ బిన్ రువైబహ్ (ర) కథనం: అతను బిష్ర బిన్ మర్వాన్‌ను మెంబరుపై రెండుచేతులు ఎత్తటం చూసి, అల్లాహ్(త) రెండుచేతులను నాశనం చేయుగాక, ప్రవక్త (స) మెంబరుపై ఒక చేయి ఎత్తటం, ఒకవేలుతో సైగచేయడం నేను చూశాను.[389](ముస్లిమ్)

١٤١٨ - [ ١٨ ] ( ضعيف ) (٤٤٤/١)

وَعَنْ جَابِرٍ قَالَ:لَمَّا اسْتَوَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمَ الْجُمُعَةِ عَلَى الْمِنْبَرِ قَالَ:"اجْلِسُوْا"فَسَمِعَ ذَلِكَ ابْنُ مَسْعُوْدٍ فَجَلَسَ

عَلَى بَابِ الْمَسْجِدِ فَرَآهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فقال: "تَعَالَ يَا عَبْدَ اللهِ بْنَ مَسْعُوْدٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1418. (18) [1/444-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ఒకసారి ప్రవక్త (స) జుమ'అహ్ రోజు నిశ్చింతగా మెంబరుపై కూర్చున్నారు. ప్రజలు నిల్చొని ఉండటం చూసి, ప్రవక్త (స) 'కూర్చోండి' అని అన్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ ఆ పదాన్ని వినగానే మస్జిద్ తలుపు వద్ద కూర్చుండి పోయారు. ప్రవక్త (స) అతను మస్జిద్ తలుపు వద్ద కూర్చొని ఉండటం చూసి 'అబ్దుల్లాహ్! లోపలికిరా! అని అన్నారు.[390] (అబూ దావూద్)

---

389) వివరణ-1417: అంటే బిష్ర్ బిన్ మర్వాన్ జుమ'అహ్ 'ఖు'త్బా ఇస్తున్నాడు. రెండు చేతులను ఎత్తేవాడు. సామా న్యంగా కొందరు ఉపన్యాసకులు, ప్రసంగించే వారు చేతులు ఎత్తినట్టు అది చూసిన 'ఉమారహ్ బిష్ర్ బిన్ మర్వాన్‌ను శపించారు. ఎందుకంటే ప్రవక్త (స) 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఒక చేయి ఎత్తి చూపుడు వ్రేలుతో సైగచేసే వారు. అందువల్ల 'ఖు'త్బా ఇచ్చే వారు. రెండు చేతులను ఎత్తరాదు.

390) వివరణ-1418: అంటే ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వటానికి మెంబరుపై కూర్చున్నారు. కొందరు అనవసరంగా నిలబడి ఉంటం గమనించి, 'కూర్చోండి' అని అన్నారు. ఇంతలో 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ మస్జిద్ లోపలికి వస్తున్నారు. మస్జిద్ ద్వారం వద్దకు చేరుకోగానే ప్రవక్త (స) కూర్చోండి అన్న పదం విని అక్కడే కూర్చుండి పోయారు. అది చూసి ప్రవక్త (స) 'నీవు లోపలికివచ్చి కూర్చో' అని అన్నారు. ఈ 'హదీసు' ద్వారా అనుచరులు ఎంతగా ప్రవక్త (స)కు

١٤١٩ - [ ١٩ ] ( ضعيف ) (٤٤٥/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَدْرَكَ مِنَ الْجُمُعَةِ رَكْعَةً فَلْيَصِلْ إِلَيْهَا أُخْرَى وَمَنْ فَاتَتْهُ الرَّكْعَتَانِ فَلْيُصلِّ أَرْبعًا" .أَوْقَالَ: "الظُّهْرَ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ .

1419. (19) [1/445-**బలహీనం**]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ ఒక రకా'తు లభించిన వారు మరో రకాతు చదువుకోవాలి, జుమ'అహ్ 2 రకాతులు తప్పిన వారు 4 రకా'తులు చదువు కోవాలి అంటే "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి అని ప్రవచించారు.[391] (దారు ఖుతునీ)

=====

٤٦ - بَابُ صَلَاةِ الْخَوْفِ

## 46. భయాందోళనలలో నమా'జు

భయం అంటే అపాయం, ఆందోళన, శత్రువుల నుండి అపాయం ఉన్నప్పుడు, నమా'జు స్థితిలో వారు దాడి చేస్తారని భయం ఉన్నప్పుడు నమా'జు చదివే పద్ధతి ఏమిటంటే. ఇమాము ప్రజలను రెండు వర్గాలుగా చేయాలి. ఒక వర్గం ఇమాము వెనుక నిలబడాలి. మరో వర్గం శత్రువుల వైపు తిరిగి దాడిచేయకుండా చూస్తూఉంటారు. ఇమాము వెనుక ఉన్న బృందం ఒక రక'అతుచదివి, శత్రువులకు ఎదురొడ్డి నిలబడు తుంది. శత్రువులకు ఎదురుగా ఉన్న బృందం వచ్చి ఇమాముతో కలసి ఒకరకా'తు చదివి తిరిగి వెళ్ళి పోతుంది. ముందు వెళ్ళిన బృందం తిరిగి వచ్చి, తన మిగిలిన రెండవ రకాతు ఒంటరిగా చదువుకొని ఇమాముతో కలసి సలామ్ పలుకుతుంది. రెండవబృందం తిరిగి వచ్చి తమ ఒక రకాతును ఒంటరిగా పూర్తిచేసు కుంటుంది.

---

విధేయత చూపేవారో తెలుస్తుంది. అదేవిధంగా 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు మధ్యలో ఇలా అనవచ్చు.

391) వివరణ-1419: జుమ'అహ్ నమా'జు తప్పిన వారు "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. అయితే ప్రామాణిక అభిప్రాయం ఏమిటంటే, ఖ'అదహ్ లేదా తషహ్హుద్ దొరికితే రెండు రకాతులు చదువుకోవాలి. సలామ్ పలికిన తరువాత వస్తే "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. ఈ 'హదీసు' బలహీనమైనది.